# నేడు కార్యకర్తలకు అందుబాటులో బుర్రా



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 25:**
కందుకూరు వైసీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం కార్య కర్తలకు అందుబాటులో ఉంటారని వైసీపీ కార్యాలయం నుంచి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి వైసీపీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం వలేటివారిపాలెం మండలం అమ్మపాలెంలో వరికూటి కొండారెడ్డి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం వైసీపీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఒక ప్రకటన విడుదల చేసింది.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# వర్షాకాలం దోమలకు పండగే

**సమరానికి సిద్ధం అవుతున్న దోమలదండు**

**చికిత్స కంటే దోమల నివారణ ఉత్తమం**

**వ్యాధులతో కుదేలవుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలు**



**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 25**
వర్షాకాలం వచ్చిందంటే మేమున్నామంటూ దోమలు హెచ్చరికలు జారి. చేస్తుంటాయి. ఈ సీజన్ తో పాటు సీజనల్ వ్యాధులు కూడా స్వాగతం పలుకుతాయి, అందులో ముఖ్యంగా దోమలు దండ యాత్ర ప్రారంభం అవుతుంది, చేతివేళ్లతో నలిపితే ఊపిరి పోయే దోమ మనిషి ఊపిరినే తీసేస్తుంది. కోడితే కొట్టుకొని పో యే చిన్న ప్రాణి అయిన దోమ మనిషి ప్రాణాన్ని గాల్లోకి వదిలేస్తుంది ఆడ, మగ, చిన్న,పెద్ద తారతమ్యం లేకుండా అందరిని వణికించడానికి దోమలు సిద్ధమవుతున్నాయి. వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధులను పూర్తిస్థాయిలో వ్ అరికట్ట లేకపోతు న్నా రు. దోమలను నియంత్రించడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతుంది. అంతేకాకుండా ప్రజలకు కూడా దోమల నివారణ చర్యల్లో భాగమైతే తప్ప ఈ సమస్య తలెత్తదు.దీనికి తోడు జాగ్రత్తలు ఎన్నో తీస్తున్న ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలలో చైతన్యాన్ని కల్పించాలని ప్రజా ప్రతినిధులనుండి అధికార గుణం వరకు చెప్పే మాటలు విఫలమై దోమలు వెక్కిరిస్తూనే ఉన్నాయి. చెట్టు అంత మనిషి ప్రాణాన్ని అమాంతం కదిలించేస్తుంది గ్రామీణ ప్రాంతాల్లో దోమల ప్రభావం ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దోమలు వలన అనారోగ్యా నికి గురవుతున్న పేద , మధ్యతరగతి కుటుంబాలు మంచానికి పరిమితమయ్యే పరిస్థితి . దీనివల్ల పూట గడవడం కూడా కష్టమవుతుంది. మరోవైపు వైద్య ఖర్చులకోసం అప్పుల పాలు అవుతూ జీవితాన్ని ఏదోలా నెట్టుకొస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి . కుటుంబాల జీవన పరిస్థితులు దిగజారే ప్రభావం ఉంది ప్రభుత్వం ముందుగానే సరైన ప్రణాళికతో దోమలను అరికట్టే సీజనల్ వ్యాధులకు అడ్డు కట్ట వేయకపోతే ఎన్నో కుటుంబాలు కుదేలయ్యే పరిస్థితి ఉంది. ప్రస్తుతం మండల వ్యాప్తంగా వైరల్ ఫీవర్లు మొదలయ్యాయి, ఎక్కడ చూసినా ప్రజలు చిన్నారులు ఆసుపత్రులు చుట్టూ క్యూ కడుతున్నారు. వీళ్ళకు వేల డబ్బులు ఖర్చులు బరిస్తూ కాలం వెళ్ల బుచ్చుతున్నారు. దోమలు మాత్రం రోజురోజుకు విజృం భిస్తున్నాయి. అధికారులు ఈమధ్య గ్రామ పంచాయత్లో ఫాగింగ్ కూడా చేసిన దాఖలాలు లేవు. వర్షాకాలంలో ప్రజలను పట్టి పీడించడానికి పెద్ద ఎత్తున వ్యాధులు కూడా పొంచి ఉన్నాయి. ప్రజలకు అతిముప్పుగా మారేది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు. దోమల కారణంగా వచ్చే ఈ వ్యాధుల బారిన పడకుండా అందరూ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు దోమల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన సదస్సులు నిర్వహించే ప్రయత్నాలు చేస్తే కొంతలో కొంతైనా దోమల నివారణకు దోహదపడతాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ దిశగా అధికారులు అడుగులు వేసి మారుమూల గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు సిబ్బంది పంచాయతీ రెవెన్యూ శాఖలను సమన్వయం చేసుకొని పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించాలని ప్రజానీకం కోరుతున్నారు.

## గుట్టుచప్పుడు కాకుండా....

# ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన...

**నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములు ఫ్రీ హోల్డ్**

**నిజమైన అసైనీలకు దక్కని ఫలితం -చౌకగా ఎస్సీ, ఎస్టీల భూములు కొట్టేసిన వైనం**



**పెన్ పవర్ తర్లుపాడు సెప్టెంబర్ 25**
పేదవాడి జీవన ప్రమాణాన్ని పెంపొందించేందుకు, జీవనోపాధి మెరుగుపరచడానికి ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ద్వారా ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేసింది. గత ప్రభుత్వాల హాయంలో పలు దఫాలలో ఈ పట్టాలను పేదలకు మంజూరు చేశారు. గత వైసిపి ప్రభుత్వం పాలనలో 20 సంవత్సరాలకు ముందు పంపిణీ చేసిన అసైన్మెంట్ భూములకు యాజమాన్య హక్కులు (ఫ్రీ హోల్డ్) కల్పిస్తూ జీవో జారీ చేసింది. తర్లుపాడు మండలంలో ఈ ఫ్రీ హోల్డ్ జీవో నెపంతో నిజమైన అసైనీలకు న్యాయం జరగకుండా కొందరు బడా నాయకులు, భూ అక్రమణదారులు పలు అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను ఆక్రమణదారులకు కట్టబెట్టేందుకు కొందరు రెవెన్యూ అధికారులు పావులు కదిపి, ఫ్రీ హోల్డ్ లోకి తీసుకు వచ్చినట్లు సమాచారం.అసైన్మెంట్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తున్నారని ముందుగానే సమాచారం అందుకున్న కొందరు బడా నేతలు కుట్రపూరితంగా ఎస్సీ, ఎస్టీల భూములను చౌక ధరకే కొట్టేసి, ఆ భూములను రెవెన్యూ అధికారుల సహకారంతో ఫ్రీ హోల్డ్ పరిధిలోకి తీసుకువచ్చారు. కొనుగోలు చేసిన వారి పేర్లతో యాజమాన్య హక్కులు కల్పిస్తూ,రిజిస్టర్ చేసేందుకు ఫైల్ ముందుకు కదిలినట్లు మండల ప్రజలు గుసగుసలాడుకుం టున్నారు. రిజిస్టర్ అయిన అసైన్డ్ భూముల్లో కొన్ని నిబంధనలకు విరుద్ధంగా గిఫ్ట్ డీడ్లుగా చేసి,ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని, 20 ఏళ్ల పరిమిత దాటిన భూములను ఎక్కువగా ఫ్రీ హోల్డ్ చేసినట్లు సమాచారం.

**పారదర్శక పరిశీలన ఎక్కడ?**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫ్రీ హోల్డ్ పేరుతో వందలాది ఎకరాల అసైన్డ్ భూములను,అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారంటూ రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి.దీంతో ఫ్రీ హోల్ రిజిస్ట్రేషన్స్ నిలుపుదల చేస్తూ ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలలో ఫ్రీ హోల్డ్ పేరుతో ఇప్పటికే రిజిస్ట్రేషన్ పూర్తయిన భూములను, రిజిస్ట్రేషన్ కు ప్రతిపాదించిన భూములను పరిశీలించేందుకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించింది. ఈ మేరకు తర్లుపాడు మండలానికి జిల్లా సివిల్ సప్లై అధికారి అయిన ఎం.వి సత్యనారాయణ ను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా నియమించారు. బుధవారం ఈ మండలంలోని ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్లు,ప్రతిపాదిత లిస్టు, వారి అర్హతలు,తదితర వివరాలను పరిశీలించేందుకు ఆయన తహసిల్దార్ కార్యాలయానికి వచ్చారు.ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు గుట్టు చప్పుడు కాకుండా అధికారి తనిఖీ నిర్వహించేందుకు పావులు కదిపారు.ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్న నాలుగో స్తంభమైన పాత్రికేయులకు సైతం సమాచారం అందివ్వకుండా కార్యాలయంలో డాక్యుమెంట్ల పరిశీలన కార్యక్రమం చేపట్టారు.పారదర్శకంగా తనిఖీ నిర్వహించాలని ప్రభుత్వాలు చెప్తున్నప్పటికీ,పరిశీలనకు విచ్చేసిన ఉన్నతాధికారైన కనీసం పాత్రికేయులకు సమాచారం అందించారని అడగకపోవడం గమనార్హం. అదే సమయంలో తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న పాత్రికేయులు మీరు ఎందు నిమిత్తం వచ్చారని అడగగా, అనంతరం ఫ్రీ హోల్డ్ పరిశీలనకు వచ్చినట్లు తేటతెల్లమైంది.తదుపరి ప్రత్యేక అధికారి రెవెన్యూ అధికారులతో ఫ్రీ హార్డ్ రిజిస్ట్రేషన్ ఫైళ్ల పూర్తి నివేదికను సమర్పించాల్సిందిగా కోరారు. మొత్తం తర్లుపాడు మండలంలో 5227 ఎకరాల 81 సెంట్లు భూమికి యాజమాన్య హక్కులు కల్పించాలని రైతులు కోరగా, రెవెన్యూ అధికారులు 3302 ఎకరాలు భూమి ని ఫ్రీ హోల్డ్ పరిధిలోకి పరిశీలించి తీసుకువచ్చినట్లు తుది జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు.ఇప్పటికే ఆ భూములలో 94 మంది రైతులకు గాను 198 ఎకరాల అసైన్డ్ భూమిని,22ఏ రిజిస్టర్ నుండి తొలగించి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించినట్లు తెలిపారు. ఈ భూములన్నింటికీ సంబంధించిన సమగ్ర నివేదికను అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రెవెన్యూ అధికారులు అందించిన నివేదికను పారదర్శకంగా పరిశీలించి, తుది జాబితాను ఉన్నతాధికారులకు అందజేస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. మరి ప్రజలు పెదవిరుస్తున్న ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ల అవకతవకులను బయటికి తీస్తారో?పారదర్శకత పేరుతో చేతులు దులుపుకుంటారో వేచి చూడాల్సిందే?.

# మాచర్ల కుటుంబీకులచే రూ.5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్



**భట్టిప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 25:**
భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల నాగరాజు గారి అన్న, వదిన లు రూ 5 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు అందించారు. మాచర్ల నాగరాజు సోదరుడైన మాచర్ల శివ భాస్కర్-మాచర్ల సునీత దంపతులు వరద బాధితుల సహాయార్థం 5 లక్షలు రూపాయల చెక్కును వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నాగరాజు, జంపాల మురళి, అత్తలూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విధేయతకు పట్టం

## దామచర్ల సత్యకు శుభాకాంక్షలు -చిడిపోతు వెంకట సురేష్ బాబు

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 24**
ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ గా ఎంపికైన యువ నాయకుడు, మంచిమనిషి, నిగర్వి, దామచర్ల సత్యకు ప్రముఖ కాంట్రాక్టర్ చిడిపోతు వెంకట సురేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరు దామచర్ల కుటుంబం అని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి నిస్వార్థమైన సేవను పార్టీకి అందజేశారని అన్నారు. నిస్వార్థమైన సేవను గుర్తించిన చంద్రబాబు మొట్టమొదటగా ప్రకటించిన నామినేటెడ్ పోస్టులో దామచర్ల సత్యకు పదవి రావడం వెనక దామచర్ల సత్య పార్టీకి చేసిన కృషి అర్థమవుతుందని అన్నారు. స్వార్థం లేకుండా పార్టీకి నిస్వార్థమైన సేవ చేసినప్పుడు పదవులు అవే వస్తాయని అన్నారు. అందుకు దామచర్ల సత్య ఉదాహరణ అని అన్నారు. దామచర్ల సత్య ను ఏపీ మారి టైం చైర్మన్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. దామచర్ల సత్య తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని సురేష్ బాబు ఆకాంక్షించారు.



## గ్రామాల్లో అభివృద్ధికి

# 140 కోట్ల మంజూరు





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 25**
గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను చేపట్టేందుకు 140 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యాక్రమాలు, రైతాంగానికి ఉపయోగపడేలా పొలం బడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమిమ్ అన్సారియా వివరించారు. జిల్లలో 2.69 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. అర్హత వుండి పెన్షన్ రాలేని వారికి అక్టోబర్ నెల నుండి గ్రామా సభలు నిర్వహించి అర్హత గల పెన్షన్ లబ్దిదారులను గురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 ప్రోగ్రాం కింద రాబోవు 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో జిల్లాను ముందు నిలిపేందుకు ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుచున్నాదన్నారు. ప్రతి శనివారం హౌసింగ్ డే జరుపుకుంటూ ఇల్లు మంజురైన లబ్దిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తున స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు జరుగుచున్నవని, ప్రజలు కుడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయి తమ గ్రామాలను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి శ్రీ శ్రీనివాస రావు పొలం బడి కార్యక్రమం వివరాలను, ఆవశ్యకతను వివరించారు.



ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఒ సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి, తహసిల్దార్ మురళి, కొండపి నియోజక వర్గ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం అభినందనీయం

### బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వెంకటస్వామి





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 25**

కూటమి ప్రభుత్వం హయాంలో వంద రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందని బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి అన్నారు కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నక్కల శేషాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి వంద రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అందించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ కాగిత దిలీప్ సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సైను సన్మానించిన నాయకులు



**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 25**

పుల్లల చెరువు మండలానికి వచ్చిన ఎస్సై సంపత్ కుమార్ నీ బుధవారం పుల్లల చెరువు టీడీపీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్,నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని, అసాంఘిక కార్యకలాపాలు, పేకాట, జూదాలు జగకుండ చూడాలని పయ్యావుల ప్రసాద్ ఎస్సైనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు హనుమంత్, మాజీ సర్పంచ్ వేముల కిష్టయ్య,కాయాకోకుల యల్లయ్య, పగిపాటి వెంకటేశ్వర్లు, పగడాల వీరంజీ పాల్గొన్నారు.

## ఎస్సైను సన్మానించిన ఎస్సీపాలెం నాయకులు



**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 25**

పుల్లల చెరువు మండలానికి వచ్చిన ఎస్సై సంపత్ కుమార్ నీ బుధవారం పుల్లల చెరువు ఎస్సీ పాలెం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దోర్నల్ల పేరయ్య, చిరదల పోతయ్య,చిరదల రవి,చీరదల రమేష్, గర్నిపూడి వెంకటేష్, బడిపాటి వెంకటయ్య,దానియేలు, సందేశు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా బాలసుబ్రమణ్యం వర్ధంతి వేడుకలు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 25**

గాన గంధర్వ బిరుదాంకితుడు, ప్రముఖ సినీ గాయ కులు, దివంగత ఎస్పి బాలసుబ్రమణ్యం నాలుగ వ వర్ధంతి వేడుకలు బుధవారం నాడు పొదిలిలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్ లోని లక్ష్మీనారాయణ క్లినిక్ లో ఎస్పీ బాలసుబ్రమణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితుల బృందం షేక్ మహమ్మద్ రఫీ, బండి అశోక్, ఎస్ యాసిన్, షేక్ రోటి యస్దాన్, డాక్టర్ కే లక్ష్మీనారాయణ, నీలకంఠం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 25**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి. స్వరూప రెడ్డి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ప్రశ్నపత్రాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదలకుంటపల్లెలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ఈ పరీక్ష ఎంతగానో దోహదపడుతుందన్నారు. శాస్త్రీయతకు' 'హాయ్' చెప్పండి. సూడో సైన్స్ కు 'నో' చెప్పండి. సైన్స్ కు' సై'చెప్పండి. శాస్త్ర ప్రచార ఉద్యమానికి 'జై' చెప్పండి. దేశం కోసం 'సైన్స్' అని చెప్పండి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తూ, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు కె .రామిరెడ్డి మాట్లాడుతూ నిత్యజీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలపై



విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించాలన్నారు. గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో వస్తున్న మార్పులను గమనించాలన్నారు. విద్యార్థులు సైన్స్ పై అవగాహన పెంచుకొని మూఢనమ్మకాలను విడనాడాలన్నారు.



పాఠశాల చైర్మన్ కాల్వ మహేశ్వరరావు మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం అన్నది సాధారణ విషయం కాదన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రభుత్వము చట్టం తీసుకొని రావాలని ద్వారా అందవిశ్వాసాలు, చాందస భావాలు తగ్గుతాయి అన్నారు. సైన్సును విస్తృతంగా ప్రచారం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. వరలక్ష్మమ్మ, ఐ. ధనార్జన రెడ్డి, జె.రమాదేవి, ఎం. పిచ్చయ్య, సీహెచ్. బాలసుందరం, షేక్. ఆరిఫ్, ఎ.నాగరాజు, పి.జగ్జీవన్ కుమార్, జి. సరస్వతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

### వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యం -గ్రామ పంచాయతీ ల నిర్వీర్యం

### సర్పంచులు కు తెలీకుండానే నిధుల మళ్లింపు -గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 25**



రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీఏ ప్రభుత్వం యొక్క లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు పేర్కొన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఆయన గిద్దలూరు నియోజకవర్గంలో అన్ని మండలాలలో పర్యటిస్తూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తూ కార్యకర్తల ను ప్రోత్సహిస్తూ పట్టణం , గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ ప్రభుత్వ100 రోజుల పనితీరును వివరిస్తూ , చేసిన అభివృద్ధి , అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరిస్తూ ప్రజాబిమానాన్ని కూడగడుతున్నారు . ఈసందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ వైకాపా పాలనలో గ్రామ పంచాయతీల అభివృద్ధిని గాలికి వదిలేసి సర్పంచ్ అధికారాలను నిర్వీర్యం చేశారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లిన దాఖలాలు కూడా లేవన్నారు. తన పాలనా కాలమంతా ప్రజలను వేధించడం పీడించడమే లక్ష్యంగా పెట్టుకుని అరాచక,రాక్షస పాలనను జగన్మోహన్ రెడ్డి సాగించారని ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ను పక్కనపెట్టి రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం తో పాలన నడిపాడని ఎద్దేవా చేశారు ప్రతిపక్షాగొంతునొక్కి అక్రమ కేసులు బనాయించి జైళ్ల కు పంపటం , ప్రజల స్వేచ్ఛ ను హరించటం తోనే పాలన సాగిందే తప్ప రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. అలాంటి రాక్షస పాలనను అంతమొందించి, ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి 100 రోజుల్లోనే ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలను పొందిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని, సామాజిక పెన్షన్లను 3 వేల నుంచి 4 వేలకు పెంచి, ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తూన్నామని, ఉద్యోగస్తులకు ప్రతినెల 1వ తేదీనే తమ అకౌంట్లలో జీతాలు పడుతున్నాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతారని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, రాష్ట్రంలో పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఆఖరికి కలియుగదైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదాలను కూడా కల్తీ నూనెలతో తయారు చేయించి కోట్ల రూపాయలు దండుకొని భక్తుల మనోభావాలను దెబ్బతీసారని దేవదేవుడు వెనటేశ్వరుడికి అపచారం చేసిన వైకాపా నేతలను ఆదేవుడు క్షమించడని అన్నారు అందుకే గత ఎన్నికలలో ప్రతి పక్ష హోదా కుడా రాలేదని విమర్శించారు మనకు మేలు చేసే ప్రభుత్వానికి ప్రతిఒక్కరు అండగాఉండాలన్నారు తాము ఎన్నికల్లో ఇచ్చినహామీ లన్నీ నెరవేర్చి తీరుతామని పేర్కొన్నారు.

## మురికి కాలువలో పూడికతీత పనులు చేయించిన సర్పంచ్ శంకర్





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 25**

మురుగు కాలువలు అధ్వానంగా మారి, వ్యర్థాలు పేరుకుపోయి దిగువకు నీరు పారడం ఇబ్బందిగా మారడమే కాకుండా దుర్వాసన వెదజల్లుతూ ఉండటంతో స్థానిక టీడీపీ నాయకులతో కలసి సర్పంచ్ పాలకీర్తి శంకర్ పారిశుధ్య పనులను బుధవారం చేపట్టారు. పూర్తిస్థాయిలో పూడిక తీసి ప్రస్తుత వర్షాకాలంలో మురుగు నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చర్యలకు పూనుకున్నారు. మురుగునీరు నిల్వ ఉండి, దోమలు వ్యాప్తిచెంది సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు వుండటంతో ముందు జాగ్రత్తగా ఈ పారిశుధ్య పనులకు శ్రీకారం చుట్టామని సర్పంచ్ అన్నారు. దీనిలో భాగంగా బస్టాండ్ సెంటర్ నుండి కందుకూరు రోడ్ వైపు కొంతమేరా మురికి కాలువలో పనులు చేపట్టి , అందులో పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, మురుకిని తీసివేశారు. ఈ మురికి కాలువ మరమ్మతులు చేపట్టి చాలాకాలం కావడం, అదే కాల్వపై సమీప దుకాణాలు, గృహాలవారు భారీ సైజు రాళ్లు నడవడానికి వీలుగా వేసి ఉండి, అవి పారిశుధ్య కార్మికులు తీయుటకు ఇబ్బందిగా మారడంతో, అటువంటి భారీ రాళ్లను జేసీబీ సహాయంతో తొలగించి వేశారు. ఇంకా మిగిలియున్న కాలువ పూడికతీత పనులను నేడు చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలియజేశారు.

## పొదిలిలో ఘనంగా దీన దయాళ్ జయంతి వేడుకలు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 25**

పొదిలిలో బుధవారం నాడు ఘనంగా పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు జరిగాయి పట్టణంలోని విశ్వనాధపురం లో గల బెల్లంకొండ నగర్ లో ని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ 1916లో నగ్లే చంద్రబాబు అనే కుగ్రామంలో జన్మించిన పండిట్ దీన దయాళ్ 1937లో స్వయంసేవక్ సంఘులో చేరి అంచలంచలుగా ఎదుగుతూ 1957లో జన సంఘు లో చేరి 1967లో జన సంఘ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు భారతీయ జనతా పార్టీకి పునాదిగా చెప్పుకునే దీన దయాళ్ ఉపాధ్యాయ అందరికీ ఆదర్శప్రాయులని విజయలక్ష్మి కొనియాడారు ఆర్ ఎస్ ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గే జీవిత చరిత్రను రాసిన మహనీయులు దీన దయాళ్ ఉపాధ్యాయ గా విజయలక్ష్మి చెప్పారు అలాగే సమగ్ర మానవతావాదం అనే



రాజకీయ తత్వాన్ని రూపొందించిన మహోన్నత వ్యక్తి దీన దయాళ్ ఉపాధ్యాయ గా విజయలక్ష్మి అభివర్ణించారు అటువంటి మహనీయుల ఆశయాల సాధన కోసం అందరూ గట్టి కృషి చేయాలని విజయలక్ష్మి కోరారు పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి విజయలక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, వీరి శెట్టి కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవు

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 25**

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు బుధవారం సాయంత్రం ఆయన వదిలి పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లను పరిశీలించారు ఈ సందర్భంగా వాహనాల రాకపోకలను పరిశీలించడంతోపాటు పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పొదిలి పట్టణంలో



ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా తాము ట్రాఫిక్ నియంత్రణ పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని సిఐ వెంకటేశ్వర్లు చెప్పారు వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను సక్రమంగా పాటిస్తూ, ట్రాఫిక్ అంతరాయం లేకుండా సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు సూచించారు.

## ఒంగోలు కలెక్టరేట్ వద్ద భారీ ధర్నాకు ఏర్పాట్లు చేసిన కాంగ్రెస్ పార్టీ





**ఒంగోలు, పెన్ పవర్ సెప్టెంబర్ 25**

పార్టీ జెండాలతో ఫ్లెక్సీలతో కలెక్టరేట్ ప్రాంగణం మువ్వెనలతో కలకాలం లాడుతున్న వైనం. పీసీసీ చీఫ్ శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయం ముందు వందరోజుల పాలనకు వ్యతిరేకంగా "సూపర్ సిక్స్ పథకాన్ని" అమలు పరచాలని కోరుతూ " తాళిబజావ్" కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్ వద్ద భారీ ధర్నాకు భారీ ఏర్పాట్లు పూర్తి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్న కాంగ్రెస్ శ్రేణులు.

## వరద బాధితులకు కంభం మాజీ సైనికుల ఆర్థిక సహాయం

### లక్ష ముప్పై వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ముత్తుములకు అందచేసిన మాజీ సైనికులు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 25**

విజయవాడ వరదబాధితులకు కంభం మాజీ సైనికులు ఆర్థిక సహాయం అందించారు. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని కంభం మాజీ సైనికులు మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహకారంగా రూ. 1,30,000-ల చెక్కు ను అందచేశారు.. ఈ సందర్భంగా కంభం మాజీ సైనికులందరిని ఎమ్మెల్యే అభినందించారు . ఈ కార్యక్రమంలో కంభం మాజీ సైనికుల సంఘం నాయకులు ఎస్. వేణుగోపాల్, కె సిహెచ్ పుల్లయ్య, ఎన్ . పోలయ్య, జి.అంకయ్య, జె బాలకృష్ణ, కె .రంగయ్య, ఏ. పాండు రంగయ్య, కె.చిన్నయ్య, జి.చెన్నకేశవులు, మస్తాన్ వలి తదితరులు పాల్గోన్నారు.

### నీటి ఎద్దడిని అధిగమించేందుకు నూతన బోరును ప్రారంభించిన గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ వెంకట సుబ్బయ్య

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 25**

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని 9 వ వార్డు లో గల అమ్మవారి శాల వీధిలో ప్రజలకు నీటి కొరత ఏర్పడింది, ఈ సమస్య ను స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి" దృష్టికి తీసుకువెళ్లగా అత్యవసరంగా బోరు ను వేసి ఆప్రాంతం లో నీటి ఎద్దడిని నివారించాలని ఆదేశించారు. ఆ మేరకు నగరపంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య నూతన బోరు కు భూమి పూజ చేసి బోరు నిర్మాణానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు షానే షావలి తెదేపా కౌన్సిలర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమం అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -లింగసముద్రంలో ఎమ్మెల్యే ఇంటూరి కి బ్రహ్మరథం

**లింగసముద్రం పెన్ పవర్, సెప్టెంబర్ 25**

రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. లింగసముద్రం గ్రామంలో బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి 100 రోజుల పాలన గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు వంద రోజుల ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 100 రోజుల పాలనలో 100కు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం... మన మంచి ప్రభుత్వం నాయకుల్లాగా కాకుండా సేవకుల్లాగా పని చేస్తాం కాబట్టే ఇది మంచి ప్రభుత్వం అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో దారుణపరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపగలిగే సత్తా, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు కి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారని ఎమ్మెల్యే తెలిపారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవంగల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని గుర్తుచేశారు.వరదల్లో చిక్కుకున్న ప్రజల కోసం దాదాపు 10 రోజుల పాటు దగ్గరుండి వారికి సేవలు అందించిన గొప్ప వ్యక్తి నారా చంద్ర బాబు నాయుడు అని అన్నారు. అవ్వ తాతలకు పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,400 కోట్లు పంపిణీ చేసి దేశంలోనే తిరుగులేని చరిత్ర సృష్టించారన్నారు. ఎంతో మంది పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్ ను పునః నిర్మాణం చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దేనని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను" రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించమన్నారు. మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందన్నారు. ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తాం, రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం, చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుంది. వెనక్కి వెళ్లిన కంపెనీలన్నీ తిరిగి వస్తాయన్నారు. లింగసముద్రం మండలంలో గత ఐదేళ్లలో రాక్షస పాలన కొనసాగిందని, తెలుగుదేశం పార్టీ నాయకులను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఎమ్మెల్యే అన్నారు. మండలంలో టిడిపి కార్యకర్త మిరపతోటను ధ్వంసం చేస్తే, కనీసం కేసు కట్టలేదని అన్నారు. కానీ తాము ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా కేవలం అభివృద్ధిపైనే దృష్టి పెడతామని తెలిపారు. 24 గంటల పాటు ప్రజల మధ్యలోనే ఉంటూ, ప్రజల కోసం పనిచేస్తానని, రాబోయే ఐదేళ్లలో గ్రామాల్లో 100 శాతం సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ప్రజా వేదికలో 14 డ్వాక్రా సంఘాలకు 2.48 కోట్ల రుణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తర్వాత మొక్కలు నాటారు. లింగసముద్రం వెళుతున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు కి వెంగళాపురం గ్రామం దగ్గరే టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వందలాదిగా తరలివచ్చి లింగసముద్రం వరకు ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపిస్తూ, గుర్రంపై ఊరేగిస్తూ బ్రహ్మ రథం పట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసిల్దార్ సీతామహాలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాల్ రావు, మాజీ ఎంపీపీ గూడూరి కల్పన, గ్రామ టిడిపి అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, సర్పంచ్ పులి పెదరాఘవులు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కొణిదల శ్రీనివాసులు, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు హాజరయ్యారు.


















# ఎమ్మెల్యేకు 1,05,232 విరాళాలు అందజేత









**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 25:**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో విజయవాడ వరద బాధితులకు తమవంతుగా పలువురు సాయంచేస్తూ దాతృత్వం చాటుకుంటున్నారు. లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం గ్రామ టిడిపి నాయకుడు రాజవరపు మాలకొండయ్య 25,116, లింగసముద్రం గ్రామానికి చెందిన టిడిపి నేత దేవకి సుబ్రహ్మణ్యం 10,000,లింగసముద్రం మండలం పెదపవని గ్రామానికి చెందిన షేక్ రఫీ 10,000,షేక్ కరీముల్లా 10,000, సయ్యద్ మాబు 10,000, షేక్ హమద్ 10,000, సయ్యద్ నాయబ్ 10,000, కందుకూరు పట్టణం కోటారెడ్డి నగర్ కు చెందిన ద్రోణాదుల వెంకటేశ్వర్లు 10,000 విరాళాన్ని వరద బాధితుల కోసం బుధవారం ఎమ్మెల్యే నాగేశ్వరరావు కి అందించారు. అలాగే ద్రోణాదుల వెంకటేశ్వర్లు, అన్న క్యాంటీన్ కోసం 10,116 లను ఎమ్మెల్యేకు అందజేశారు. మొత్తంగా బుధవారం 1,05,232 విరాళాలను దాతలు అందజేయడం జరిగింది. వీరందరినీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు.

# మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా రాంబాబు నియామకం

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 25:**



కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖాధికారి కార్యాలయము నందు మోటారు వాహనముల తనిఖీ అధికారి గా పనిచేస్తున్న ఎస్ కే యండి రఫీ నెల్లూరు జిల్లా ఉప రవాణా కమిషనర్ కార్యాలయం నకు బదిలీ అయ్యారు. కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారిగా నెల్లూరు జిల్లా ఉప రవాణా కమిషనర్ కార్యాలయం నందు ఎన్ఫోర్స్మెంట్ ఏం వి ఐ గా పనిచేస్తూ ఉన్న చెన్నూరి రాంబాబు గారు ఇన్చార్జి ఇన్స్పెక్టర్ గా బాధ్యతలను చేపట్టడం జరిగినదని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖాధికారి టి.వి. నాగ లక్ష్మి తెలియచేశారు.

# మాగుంట పార్వతమ్మ భౌతికకాయానికి మానుగుంట నివాళి



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 25**

మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. నెల్లూరులోని మాగుంట పార్వతమ్మ స్వగృహంలో పార్వతమ్మ భౌతికకాయానికి మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహీధర్ రెడ్డి మాట్లాడుతూ మాగుంట కుటుంబంతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. తనని ఎంతో ఆప్యాయంగా పిలిచేవారని పార్వతమ్మ లేని లోటు బాధాకరమని అన్నారు. అడిగిన వెంటనే సహాయం చేసే దానగుణం పార్వతమ్మదని అన్నారు. మాలకొండ దేవస్థానం కు అడిగిన వెంటనే ఎంతో సహాయం చేశారని గుర్తు చేశారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి వారి కుటుంబ సభ్యులకు మహీధర్ రెడ్డి ధైర్యం చెప్పారు.

# విజన్ 2047 లక్ష్యం

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 25**

మోపాడు గ్రామంలో విజన్ 20 47 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సూచనల మేరకు మోపాడు గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టే సమర్థవంతమైన సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి విజన్ 2047 లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమము ఎంపీడీవో వెంకటేశ్వరరావు, డిఎల్పిఒ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిరకాల మిత్రుడు సత్యాకు అభినందనలు తెలిపిన డాక్టర్ హర్ష

### కాలేజీ చదువుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న వైనం

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 25:**

ఏ దేశమేగినా, ఎందు కాలిడినా,ఏ పీఠమెక్కినా, ఎవ్వరెదురైనా... పొగడరా ఈ తల్లి భూమి భారతిని అన్నట్లుగా ఈ కాలేజి మిత్రులు మరలా కలుసుకొని కాలేజి కాలం నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని కాసేపు ముచ్చటించుకున్నారు. ఆ ఇరువురు కాలేజి కాలం నాటి మిత్రులు ఎవరో కాదు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ గా నియామింప బడిన దామచర్ల సత్య ఒకరు కాగా, మరొకరేమో ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో ఎన్.ఎస్.ఎస్. సమన్వయ కర్తగా పని చేస్తున్న డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్. వివరాలలోకి వెళితే ప్రకాశం జిల్లా, తూర్పు నాయుడు పాలెంకు చెందిన దామచర్ల.సత్య నారాయణ అలియాస్ సత్య విశాఖపట్నం లోని గీతం యూనివర్శిటీ లో చదువుకునే రోజుల్లో, ఆంధ్రా యూనివర్శిటీ లోని శాతవాహన హాస్టల్ నందు ఉంటూ పీజీ కోర్సు చదువుతున్న గుంటూరు జిల్లా తెనాలి ప్రాంతానికి చెందిన మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తో స్నేహం ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ వారిద్దరూ కళాశాల కాలం నాటి జ్ఞాపకాలు అప్పుడప్పుడూ గుర్తుకు తెచ్చుకొని కాసేపు ముచ్చటించు కోవడం జరుగుతోంది.ఈ నేపథ్యంలో తన చిరకాల మిత్రుడు దామచర్ల సత్యాకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయి పదవిని కేటాయించగానే డాక్టర్ హర్ష బుధవారం తన కాలేజీ కాలం నాటి మిత్రుడైన సత్యాను కలుసుకొని, బొకెను ఇచ్చి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.తన మిత్రుడు సత్య భవిష్యత్ లో ఇంకా ఉన్నత స్థాయిలో మంచి పదవులను పొందాలని తాము భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ విలేఖరులకు తెలిపారు.



# స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలల సందర్శించడం చాలా సంతోషం -సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 25**

స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలను సందర్శించడం చాలా సంతోషంగా ఉందని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అన్నారు. పట్టణంలోని కోవూరు రోడ్డు నందు ఉన్న స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల పాఠశాలను బుధవారం మధ్యాహ్నం ఆమె సందర్శించారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులను పరిశీలించారు. ప్రతి విద్యార్థి వారి యొక్క మానస్థితిని, ఆరోగ్యాన్ని గురించి పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆమె విద్యార్థులను విద్యకు సంబంధించి, మరికొన్ని కుశల ప్రశ్నను అడిగి దివ్యాంగులు ఇచ్చిన సమాధానానికి ఆమె సంతోషించారు.పాఠశాల వంటగదిని, స్టాక్ రూమును సందర్శించి దివ్యాంగులకు ప్రతినిత్యం ఆహారాన్ని గురించి ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు ప్రేమతో కూడిన మంచి విద్యను అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు విద్యుతోపాటు మంచి ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులను సబ్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులు ఆడుకునేందుకు ఆట వస్తువుల కిట్లను పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డికి అందజేశారు. విద్యార్థులకు ఆమె స్వయంగా చాక్లెట్లు పంపిణీ చేశారు.పాఠశాల వారి విజ్ఞప్తి మేరకు సబ్ కలెక్టర్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,డాక్టర్ చంద్రశేఖర్ గుప్తా,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహానికి మెర్క్యూరి లైట్ ఏర్పాటుకు వినతి

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 25**



కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచన మేరకు పట్టణంలో పెద్ద బజారు నందు ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఏర్పాటులో భాగంగా విగ్రహము వద్ద మెర్క్యూరీ లైటు ఏర్పాటు చేయుటకు మున్సిపల్ కమిషనర్ కె అనూష ని కందుకూరు నగర ఆర్యవైశ్యులు మర్యాదపూర్వకంగా కలసిపుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. త్వరలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మెర్క్యూరీ లైటును ఏర్పాటు చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. అందుకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి, కమిషనర్ అనూష కి ఆర్యవైశ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కోట వెంకటనరసింహ,బొగ్గవరపు సత్యనారాయణ, తాతా లక్ష్మీనారాయణ, కోట కిషోర్, చక్కా వెంకట కేశవరావు,గుర్రం అల్లూరయ్య, మురారిశెట్టి వెంకటేష్, మోదడుగు శ్రీనివాసులు,కంకణాల వెంకటేశ్వర్లు, దేసు శ్రీను, వేమూరి సుధాకర్ తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రకాశం విద్యార్థులకు ఎన్.సి.సి అధికారుల ప్రశంసలు





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 25:**

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ నుండి ఎన్.సి.సి కాడేట్స్ గా మరో 25 మంది ఎంపికైనట్లు ఎన్.సి.సి అధికారులు వెల్లడించారు. 2024-25 వ సంవత్సరానికి 25 మందికి ఖాళీలు ఉండగా 100 మందికి పైగా ఎంపికల్లో పాల్గొన్నారు ఇందులో 8 మంది బాలికలు,17 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఎన్.సి.సి ఆఫీసర్ 34 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ మోహన్, సబ్ మేజర్ పుష్పరాజు, సుబేదార్ సంతోష్ సింగ్, హవల్దార్ పీతాంబర్ శ్రేష్ట,లు ఆధ్వర్యంవహించారు. ప్రకాశం ఎన్.సి.సి ఆఫీసర్ హిమామ్ షా, సంతోష్ ల తో పాటు కాలేజీ ఎన్.సి.సి ఇన్ చార్జ్ ఎస్.ఎన్.మీరావలి పాల్గొన్నారు.

# క్రీడల్లో విజేతలుగా నిలిచిన శ్రీవిద్య హైస్కూల్ విద్యార్థులు




**కందుకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 25**

కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం నందు నియోజకవర్గ స్థాయిలో 2024-25 సంవత్సరమునకు సంబంధించి ప్రభుత్వం నిర్వహించిన క్రీడల్లో శ్రీవిద్య హైస్కూల్ కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగా రమణయ్య హర్షం వ్యక్తం చేస్తూ ఉత్తమ క్రీడా విజేతలకు అభినందనలు తెలియజేశారు. క్రీడా విజేతలుగా నిలిచిన వారిలో కార్తీక్ షార్ట్ ఫుట్ మరియు 400 రిలే రన్ లో ప్రధమస్థానం సాధించగా, మురళి 400 రిలే రన్ లో ప్రధమస్థానం, లాంగ్ రన్ లో ద్వితీయస్థానం సాధించారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను, క్రీడా ఉపాధ్యాయునికి శ్రీవిద్య హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# సమస్యల్లేని గ్రామాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి








**పెన్ పవర్ ,కంభం అర్ధవీడు సెప్టెంబర్ 25:**

వైసీపీ పాలకులు ఐదేళ్ల పాటు గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశారని చంద్రన్న కూటమి ప్రభుత్వం వచ్చే ఐదేళ్లు గ్రామాల్లో ఏమేం అభివృద్ధి పనులు కావాలో తెలుసుకుని తీర్మానం చేసేలా గ్రామ సభలకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అర్ధవీడు మండలం యాచవరం గ్రామంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి గ్రామ ప్రజలు కూటమి నాయకులు, కార్యకర్తలు మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేయనున్న గోకులం షెడ్డు భూమి పూజా చేసిన అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేఅశోక్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామాలకు కల్పతరువు లాంటిదని, సమస్యల్లేని గ్రామాలే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం అడుగులు వేస్తుందని గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయే లక్ష్యమన్నారు. అనంతరం ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వాటిని పరిష్కారం చేయాలని అధికారులను ఆదేదించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి వంద రోజుల్లో కూటమి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కారుమంచి పీరయ్య, ఎంపీడీఓ జగదీశ్, ఏమ్మార్వో విజయ్ కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు, బోయపాటి వెంకటేశ్వర్లు, మార్నెని శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు జనసేన ఇంచార్జీ సాయిబాబా జన్మదిన వేడుకలు



**బెస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 25:**

బెస్తవారిపేట జనసేన పార్టీ కార్యాలయంలో నందు జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబా జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరియు జనసేనలో ప్రజలకు సేవ చేస్తూ మంచి మంచి పదవులు పొందాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట జనసేన పార్టీ మండల అధ్యక్షులు మండల ముంతల మధు సుధనరెడ్డి, తాడిసేట్టి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి దమ్ము తిరుపాలు,చెట్టి చర్ల గ్రామ అధ్యక్షుడు మాచర్ల విశ్వనాథ్ రెడ్డి, మండల నాయకులు బాలీశ్వరావు,బండ్లమూడి సాయన్న, ఆకుల రమేశ్,దగ్గుపాటి భూపాల్,జీవన్,సలీం, దేరంగుల అంజి, నయాబ్ రసూల్ నాగేంద్ర,,నార నారాయణ,బీజేపీ నాయకులు సంగమేశ్వర రావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవూరు హైస్కూల్లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహణ




**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 25**

ఉలవపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి మండలంలోని తెట్టు సెక్టార్ లోని చేవూరు హైస్కూలులో పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమము ఐసీడీఎస్ సూపర్వైజర్ కామేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ కిశోర బాలికలకు పౌష్టికాహారం ప్రాముఖ్యత గురుంచి తెలియజేశారు. గర్భవతులకు, బాలింతలకు కిశోర బాలికలకు రక్తహీనత గురించి కూడా క్లుప్తంగా తెలిపారు. అలానే వ్యక్తిగత పరిశుభ్రత, చిరుధాన్యాలు గురించి తెలియజేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థలు గురించి వివరించి, ఆకుకూరలు, పండ్లు, కాయకూరలు, పాలు, పాలపదార్థ్యాలతో పాటు సజ్జలు, రాగులు, జొన్నలు తదితర చిరుదాన్యాలను ఎక్కువగా, తీసుకొనవలెనన్నారు. వీటన్నింటినీ ఆహారంగా తీసుకొనడం వలన పౌష్టికాహార లోపాన్ని, రక్తహీనతను నివారించవచ్చునని సూపర్వైజర్ తెలిపారు. ఈ కార్యక్రమములో హైస్కూల్ ఉపాధ్యాయులు హెచ్.వీ.సత్యమూర్తి, టీ.పీ.మాలకొండయ్య, అంగన్వాడీ కార్యకర్తలు పీ.హెలెన్ కుమారి, కె.నళిని, కె.సునీత మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందాలి

## మండల వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ





**బెస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 25**

వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం బేస్తవారిపేట మండలంలోని మోక్షగుండం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని జక్కా మెర్సీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ల ద్వారా పంటలపై పురుగుమందు పిచికారి చేయు విధానం గురించి వివరించటం జరిగింది. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే విధంగా ప్రస్తుత సాంకేతికతను ఉపయోగించి శాస్త్రవేత్తలు ఇచ్చేటువంటి సూచనలు సలహాలను పాటించాలన్నారు. ఈ రాయితీని పాడి రైతులు ఉపయోగించుకోవాలని తెలియజేసినారు.పట్టు పరిశ్రమ శాఖ తరపున శివరాం మాట్లాడుతూ మల్బరీ ప్లాంటేషన్ మరియు మల్బరీ షెడ్ లో రాయితీపై రైతులకు అందజేస్తున్నారని ఆసక్తి కలిగిన ఉన్న రైతులు పట్టు పరిశ్రమ అధికారిని సంప్రదించి ఈ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు పవర్ స్పేర్లు, మినీ ట్రాక్టర్లు, 90 శాతం సబ్సిడీపై రైతులకు డ్రిప్పు సౌకర్యం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పండ్ల తోటలకు మొక్కలు నాటిన మూడు సంవత్సరాల వరకు మెయింటెనెన్స్ కింద రాయితీ ఇస్తున్నారని ఈ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు మోక్షగుండం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జనార్దన్ స్వామి దేవాలయంలో ప్రాయచ్చిత్త దీక్ష





**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 25**

తిరుమల తిరుపతి దేవస్థానంలో వేంకటేశ్వర స్వామివారి ప్రసాదం లడ్డు అపవిత్రమైన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు, మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మంత్రివర్యులు పవన్ కళ్యాణ చేస్తున్న ప్రాయచ్చిత్త దీక్షకు మద్దతుగా కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో కర్లపాలెం లోని జనార్ధన్ స్వామి దేవాలయం నందు బృందావనం శ్రీనివాసాచార్యులు, వేదాంతం శ్రీనివాసాచార్యులు తో జనార్దన్ స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేసి,ప్రాయచ్చిత్త దీక్ష చెయ్యటం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసీకుమారి,కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత,మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు,మాజీ సర్పంచ్ విజయ, మాజీ ఎంపీటీసీ సుజాత, నల్లమోతువారిపాలెం గ్రామ అధ్యక్షులు గరిగంటి శ్రీనివాసులు,కారుమూరి అంజనేష్, సాయిన రాంబాబు, కత్తి నాగలక్ష్మి, బండ్రెడ్డి రజినీ,పెనుమత్స పార్వతీ, పెనుమత్స లీలావతి, పెనుమత్స భారతీ, ముదునూరి సావిత్రీ, కళ్లేపల్లి ఝాన్సీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానం వైపు దృష్టి కేంద్రీకరించాలి - ఎఓ రవికుమార్





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 25:**

రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరువ చేసేందుకు వ్యవసాయశాఖ అన్నీ విధాలా చర్యలు చేపట్టి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, రైతులు దీనిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని మండల వ్యవసాయ అధికారి బీ.రవి కుమార్ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం దారకానిపాడు, బసిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రాలలో బుధవారం ఎఓ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ప్రస్తుత పంటల సరళి మరియు రాబోయే కాలంలో వేయబోయే పంటలపై అవగాహన, సబ్సిడీ మీద అందయించబోయే వ్యవసాయ పరికరముల గురించి వ్యవసాయ అధికారులు వివరించారు. అనంతరం పశుసంవర్ధకశాఖకు సంభంధించిన జేవీఓ గోవర్ధన్ మాట్లాడుతూ పశువుల దాణా, షెడ్ల గురించి వివరించారు. ఆదేవిధముగా కందుకూరు ఏ.ఎం.సీ నుండి వచ్చిన వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంట తదనంతరం పండించిన పంటను మద్దతు ధర వచ్చేంతవరకు మూడు నెలలు ఉచితముగా మరియు తదుపరి నామినల్ రుసుముతో తమ గోదాములలో దాచుకొనవచ్చునని తెలియజేశారు. ఈకార్యక్రమములో గ్రామ ఉద్యాన /వ్యవసాయ సహాయకులు హరికృష్ణ , అనిల్ వర్మ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డెల్టా రైలుకు వేమూరు స్టేషన్లో స్టాప్ ఇవ్వాలి



**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్,సెప్టెంబర్ 25:**

సికింద్రాబాద్ నుంచి రేపల్లె వెళ్లే డెల్టా ఎక్స్ప్రెస్ రైలు ను వేమూరులో ఆగేవిధంగా చర్యలు తీసుకోవాలని బాపట్ల పార్లమెంటు సభ్యుడు తేనేటి కృష్ణ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు, డెల్టాఎక్స్ప్రెస్ రైలు గతంలో వేమురు లో నిలుపుదల చేసేవారని అయితే గత కొన్నాళ్ల నుంచి వేమురు లో రైలు నిలుపుదల చేయకుండా కేవలం తెనాలి చిన్న రావూరు,భట్టిప్రోలు మాత్రమే స్టాఫ్ లుగా ఇవ్వడం జరిగిందన్నారు, దీనిపై అనే కుమారులు రైల్వే ఉన్నతాధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని,ఈ ప్రాంత ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో డెల్టా ఎక్స్ప్రెస్ రైలు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు, అదేవిధంగా బూతుమల్లి రైల్వే గేటు వద్ద ఎక్కువ సమయం గేటు వేసి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని,రైలు తెనాలి లో బయలుదేరిన తర్వాత గేటు వేసి వేమూరు వెళ్లే వరకు గేటు ఉంచటం వల్ల ఆయా ప్రాంత గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారనితెలిపారు.రైల్వే గేటు వద్ద కాపలా దారుకు ఫోన్ సౌకర్యం కల్పించి గేటు ఎక్కువ సమయం వేసి ఉంచే విధానం నుంచి విముక్తి కలిగించాలని బూతుమల్లి గ్రామానికి చెందిన పలువురు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఎంపీ కృష్ణ ప్రసాద్ రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి డెల్టా ఎక్స్ప్రెస్ నిలుపుదల చేసే విధంగా, బూతుమల్లి రైల్వే గేటు విషయంపై కూడా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటాననితెలిపారు.అదేవిధంగా విజయవాడ నుంచి బాపట్ల వరకు నాలుగో లైన్ ఏర్పాటు గురించి రైల్వే చైర్మన్ తో చర్చించినట్లు ఎంపీ కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేశారు.

# జాయింట్ డైరెక్టర్ కు వినతిపత్రం అందించిన టీచర్స్ ఫోరం



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 25**

పాఠశాల రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం మంగళగిరిలో బుధవారం జాయింట్ డైరెక్టర్ ఎం వెంకటకృష్ణారెడ్డి ని కలిసి ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీచర్స్ ఫోరం తరఫున వినతి పత్రం అందచేయడం జరిగిందని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుర్రం మురళీ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నూతనంగా మారిన పదవ తరగతి సోషల్ స్టడీస్ సిలబస్ లో పాఠ్యాంశాలు ఎక్కువగా ఉన్నాయని సిలబస్ తగ్గించాలని , రోల్ తోసంబంధం లేకుండా 9 మరియు 10 వ తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని వినతిపత్రంలో కోరారు.సాంఘిక శాస్త్ర దినోత్సవాన్ని నవంబర్ 26 న ప్రకటించాలని,తెలుగు మీడియం కూడా కొనసాగించాలని,117 జీవో వల్ల ప్రాథమిక పాఠశాలలు,ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం వలన 3 నుండి 10 వరకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బోధిస్తున్నారన్నారు. 117 జీవో ను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యస్ కె సయ్యద్ ఉన్నిసా బేగం,ఎం శేషు బాబు రాష్ట్ర కార్యవర్గ సభ్యులున్నారు.

# నియోజకవర్గస్థాయిలో విజేతలైన విద్యార్థులు





**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 25**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేమూరు నియోజకవర్గస్థాయిలో ఎదెట్లిక్స్ పోటీలలో సూరేపల్లి,పెసర్లంక విద్యార్థులు ముందంజలో ఉన్నారు. బుధవారం వేమూరు నియోజకవర్గ య డ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీలలో భట్టిప్రోలు మండలం సూరేపల్లి విద్యార్థులు అండర్ 14 విభాగంలో వి చైతన్య ప్రధమ, డిస్క్ త్రోలో మీ చైతన్య ప్రధమ,ఎం అభిరామ్ ద్వితీయ, లాంగ్ జంప్ తృతీయ స్థానం ఎం అభిరామ్ అండర్ 17 విభాగంలో 400 మీ,200 మీ రెండింటిలో ద్వితీయ స్థానం కే ప్రవళిక,షార్ట్ పుట్ వి ప్రియాంక ప్రధమ,బి గీతికా శ్రీ తృతీయ,100 మీటర్ రన్నింగ్ ప్రథమ స్థానం జె నితీష్,800 మీటర్లు కే ప్రవళిక ద్వితీయ స్థానం,లాంగ్ జంప్ జె నితీష్ ప్రథమ స్థానం, బి గీతిక శ్రీ తృతీయ,400 రన్నింగ్ కే ప్రవళిక తృతీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస శర్మ తెలిపారు. మండలంలోని పెసర్లంక పాఠశాల కు చెందిన ఎన్ సంతోష్ షాట్ పుట్ లో ప్రథమ,డిస్క్ త్రో లో కే నిహారిక ప్రథమ స్థానం,100 200,400 మీటర్ల పరుగు పందెంలో పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు మహబూబ్ భాష, పీఈటి దాసరి వెంకటప్రసాద్ తెలిపారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో

# వైద్యాధికారులు సమర్థవంతంగా పనిచేయాలి







**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 25:**

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడలో వైద్యాధికారులు సమర్థవంతంగా పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, వైద్యులను ఆదేశించారు. బుధవారం ఉదయం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ తమీమ్ అన్సారియా తో కలసి కొండపి కమ్యూనిటి వైద్యశాలను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి గదులను, అత్యవసర సేవా విభాగంను, ఎక్స్ రే, ఎన్ టి ఆర్ వైద్య సేవల కౌంటర్ ను, కాన్పులు, పిల్లల వార్డులను, మందుల స్టోరేజి విభాగాలను తదితర విభాగాలను, హాజరు పట్టికలను క్షుణ్ణంగా పరిశీలించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణపై ఈ సందర్భంగా మంత్రి అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఆసుపత్రి నిర్వహణపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి, వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వున్న గదులను ఒక క్రమ పద్ధతిలో వినియోగించుకుంటూ ఆసుపత్రి నిర్వహణ పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా మంత్రి, వైద్యులకు సూచించారు. మంత్రి వెంట ఆర్డిఓ శ్రీ సుబ్బారెడ్డి, ఆసుపత్రి సుపరింటెండెంట్ డా. వరలక్ష్మి, వైద్యులు, తహసిల్దార్ శ్రీ మురళి, ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్‌తో పార్వతమ్మ కు

# విడదీయరాని అనుబంధం


### రెడ్ క్రాస్ కేంద్రంలో మాగుంట పార్వతమ్మకు ఘనంగా నివాళులు



**కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 25**

జిల్లాలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు విస్తరించడానికి మాగుంట కుటుంబసభ్యులు, ముఖ్యంగా పార్వతమ్మ విశేషంగా కృషి చేసారని, ఆర్థికంగా అండగా నిలిచి ప్రోత్సాహించారని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం రెడ్ క్రాస్ భవనంలో కావలి మాజీ శాసనసభ్యులు మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి రెడ్ క్రాస్ ప్రతినిధులు, రెడ్ క్రాస్ సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా రవిప్రకాష్ మాట్లాడుతూ, నెల్లూరు మరియు కావలి పట్టణాలలో రెడ్ క్రాస్ రక్తకేంద్రాలు ఏర్పాటుకు పార్వతమ్మ బారి విరాళాలు ఇవ్వడంతో పాటు, నెల్లూరులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మాగుంట సుబ్బారామరెడ్డి మానసిక వికలాంగుల కేంద్రం ఏర్పాటు చేసారని అన్నారు. కావలి, కనిగిరి రెడ్ క్రాస్ శాఖలకు అంబులెన్సులు అందజేశారని అన్నారు. వారి మరణం జిల్లా రెడ్ క్రాస్ ఉద్యమానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు కలికి శ్రీహరి రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, కె హరినారపరెడ్డి, రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# డియస్పిని మర్యాదాపూర్వకంగా కలసిన ఆర్టీసీ డియం



**కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 25**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి. శ్రీధర్ ను బుధవారం ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా ఆర్టీసీ డియం రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, బస్టాండ్ లో ఇటీవల జేబు దొంగతనాలు, సెల్ ఫోన్ దొంగతనాలు ఎక్కువైనందున సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని, తమ వంతుగా డిపో ప్రాంగణంలో పోలీస్ అవుట్ పోస్ట్ ను పునరుద్దరించాలని కోరగా, అందుకు డియస్పి పి శ్రీధర్ అంగీకరించారు. బస్టాండ్ వద్ద ప్రయివేట్ వాహనాల నియంత్రణకు కూడా సహకరించాలని డియం డియస్పికి విన్నవించారు.

# పోట్లూరు వద్ద మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న ఎస్.ఐ వెంకట్రావు

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 25:**

అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్థానిక ఎస్ఐ వీ.వెంకటరావు బుధవారం పోట్లూరు వద్ద పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇసుకను తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో ఎస్సై తన సిబ్బందితో వెళ్లి ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోట్లూరు గ్రామం వద్ద పట్టుకున్నారు. ఇసుక తరలింపునకు సంబంధించి సరియైన పత్రాలు ట్రాక్టర్ వాహన చోదకుల వద్ద లేకపోవడంతో మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని, డ్రైవర్లను అదుపులోనికి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడ్డ నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వెంకట్రావు తెలిపారు.



# ఉద్యాన శాఖ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

### పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వెల్లడి
### ఉద్యాన శాఖ అధికారి శ్వేత
### ఏవో షేక్ మహమ్మద్





**పెన్ పవర్, కంభం సెప్టెంబర్ 25**

ఉద్యాన శాఖలో అమల్లో ఉన్నటువంటి రాయితీలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి శ్వేత వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్ తెలిపారు బుధవారం అర్ధవీడు మండలంలోని వెలగలపాయ గన్నేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు వివరించారు. మామిడి జామ బత్తాయి దానిమ్మ వంటి శాశ్వత పంటలకు 3 సంవత్సరాల పాటు 40 శాతం వరకు సహాయం అందించబడును. టిష్యూ కల్చర్ అరటి మరియు బొప్పాయి వంటి పంటలకు 2 సంవత్సరాలు పాటు 40% వరకు రాయితీ అందించబడును. హైబ్రిడ్ కూరగాయలు సాగు చేసే రైతులకు ఒక హెక్టార్ కి 20000 రాయితీ అందించబడుని తెలిపారు. పూల సాగు చేసే రైతులకు ఒక హెక్టార్ కి 16,000 రాయితీ అందించబడును. పండ్ల తోటల్లో కూరగాయలు మరియు పూల లో మల్చింగ్ వేసుకున్న రైతులకు ఒక హెక్టార్ కి 16,000 అందించబడును రైతుల పొలాల్లో తోట ఉత్పత్తుల సేకరణ, గ్రేడింగ్ ప్యాకింగ్ మరియు నిలువ చేయడానికి ప్యాక్ హౌస్ ఒక యూనిట్ కి 2 లక్షల వరకు 50 % సహాయం అందించబడును వ్యక్తిగత నీటి కుంటల కు రైతుల అందించబడునని తెలిపారు మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందులు వద్దు... సేంద్రియ ఎరువులు ముద్దు





**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 25**

పురుగుమందులు వద్దు ..సేంద్రియ ఎరువులే ముద్దని వ్యవసాయ శాఖ ఏఓ ఎం హేమంత్ కుమార్ అన్నారు. మండలంలోని అయ్యవారి పల్లి మరియు అంకభూపాలపురం గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని వ్యవసాయ అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయ శాఖ వారి సలహాలు పాటించకుండా విచ్చలవిడిగా ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల వ్యవసాయంలో సాగు ఖర్చు పెరిగి అలాగే మిత్ర పురుగులు నశించి పంటలు దిగుబడులు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. రైతులు విషయాలు దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖ వారి సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారు. అలాగే సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. రైతులందరూ కూడా రసాయనక ఎరువులు క్రమేపి తగ్గించి సేంద్రియ ఎరువుల వాడుకోవాలని సూచించారు. నానో యూరియా మరియు నానో డిఏపి వాటి వాడకం గురించి వివరించడం జరిగింది. అంక భూపాలపురం రైతు సేవ కేంద్రం నందు ఖరీఫ్ సీజన్లో మినుము (విబిఎన్-8) విత్తనాలు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మినుము విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం వరి నారుమడులు పరిశీలించి దానిలో ఐరన్ దలోపం ఉండటం గమనించి జవారణకు ఫెర్రస్ సల్ఫేట్ 5 5 గ్రాములు లీటర్ నీటికి మరియు నిమ్మఉప్పు 1గ్రాము లీటర్ నీటితో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు, అమ్మపాలెం గ్రామ సర్పంచ్ చెన్నిబోయిన ఓబుల్ కొండయ్య, ప్రగడ మోహన్ కుమార్, సిరిగిరి కొండారెడ్డి , బక్క మోతుల ప్రసాదు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కావలి ట్రంక్ రోడ్డుకు మాగుంట పార్వతమ్మ పేరును పెడతాము

### పార్వతమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన కావ్య





**కావలి : పెన్ పవర్ సెప్టెంబర్ 25**

కావలి పట్టణంలోని ట్రంక్ రోడ్డుకు ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పేరును పెడతామని, ఆవిధంగా మున్సిపాలిటీలో తీర్మానం కూడా చేయిస్తామని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కావలి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో అలాగే బ్రిడ్జి సెంటర్ లో నిర్వహించిన కావలి మాజీ శాసనసభ్యులు మాగుంట పార్వతమ్మ సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి ప్రజల అమ్మ మాగుంట పార్వతమ్మ మరణం రాజకీయ పార్టీలకు, కావలి పట్టణ ప్రజలకు తీరని లోటన్నారు. నిత్యం కావలి పట్టణంలో ఎవరో ఒకరితో మమేకమవుతు తన భావాలు పంచుకునేంతగా పార్వతమ్మ జీవితం కావలితో మమేకమైందని తెలిపారు. నా రాజకీయ ఆరంగేట్రం మాగుంట పార్వతమ్మ దయేనని, జలదంకి సొసైటీ అధ్యక్షుడిగా, జలదంకి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా పనిచేయడం జరిగిందన్నారు. భర్త మాగుంట సుబ్బరామరెడ్డి మరణానంతరం రాజకీయాల్లోకి వచ్చి మెట్టినింటికి, పుట్టినింటికి వన్నెతెచ్చిన మహనీయురాలు మాగుంట పార్వతమ్మ అని కొనియాడారు. నిత్యం ప్రజా సేవకై పరితపించిన మానవతా మూర్తని అన్నారు. సామాన్య కార్యకర్త కోసం జిల్లా కలెక్టర్ నుండి ముఖ్యమంత్రి వరకు సైతం వెళ్లి పని పూర్తి చేయడం ఆమె నైజమన్నారు. ఈరోజు మనం నడిచే కావలి ట్రంకు రోడ్డు ఆ మహాతల్లి బిక్షని తెలిపారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి నేతలు గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, నాయుడు రాంప్రసాద్, తిరివీధి ప్రసాద్, జనసేన నాయకులు సిద్దు, పొబ్బా సాయి విటల్, ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ, విద్యార్థులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ రైతులు ఆధునిక వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్






**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 25**

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులను సాధించుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి కోరారు బుధవారం నాడు మండలంలోని ఆముదాలపల్లి, తలమల్ల గ్రామాల్లో రైతులతో పొలంబడి కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అమలు చేస్తున్న రాయితీలు, సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకోవడం ద్వారా వ్యవసాయకంగా, ఆర్థికంగా ఎదగాలని సూచించారు రైతులు తాము సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని, తద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్ సూచించారు ఈ కార్యక్రమంలో ఆముదాలపల్లి, తలమల్ల గ్రామాల కు చెందిన రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆకస్మిక తనిఖీ





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 25**

గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు సభ్యత్వ నమోదు , రీడర్షిప్ పెంచాలని గ్రంథాలయ సెస్ బకాయిలు వసూలు అప్డేట్ చేయాలని సూచించారు .గిద్దలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య విచ్చేసి పదిమంది పిల్లలకు సభ్యత్వ నమోదు చేయించారు పిల్లలకి దాతగా స్పాన్సర్ గా ముందుకొచ్చారు విద్యార్థులలో గ్రంథాలయానికి అలవాటు కావాలని పుస్తకాలు ఇప్పటినుండే పోటీ పరీక్షలు సంసిద్ధం కావాలని విద్యార్థులలో ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయి అధిరోహించాలని సూచించారు పేరయ్య కు గ్రంథాల సిబ్బంది పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. శాశ్వత నమోదు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగభూషన్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రంథ పాలకులు ప్రసన్న కుమారి ,విద్యార్థులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌ను తనిఖీ చేసిన ఎంఈఓ సిహెచ్ వెంకటసుబ్బయ్య





**కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 25**

కావలి పట్టణంలోని కలగోల శాంభవి దేవాలయం పక్కన ఉన్న ఎయిట్ వార్డ్ మున్సిపల్ హైస్కూల్ ను బుధవారం మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ వెంకటసుబ్బయ్య తనిఖీ చేయడం జరిగింది. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయుల రిజిస్టరు. పిల్లల హాజరు రిజిస్టర్,లను తనిఖీ చేశారు. పాఠశాల లోని విద్యార్థుల తరగతి గదులను పాఠశాల పరిసరలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకంను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్నారా లేదా, మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇన్ టైంలో స్కూల్ కి హాజరవ్వాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం పెట్టాలని, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న నాడు- నేడు పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు.

## సేవా పక్వాడ్లో పాల్గొన్న బీజేపీ నాయకులు



గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 25

గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ఆచార్య దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బిజెపి అధిష్టాన. పిలుపు మేరకు గిద్దలూరు పట్టణము లోని రాచర్ల రోడ్ లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శుభ్రత కార్య క్రమం నిర్వహించారు ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,రాష్ట్ర కిసాన్ మోర్చ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి బాధుల్ల,నియోజక వర్గ ఏస్ సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,యువ నాయకులు కె కృష్ణ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,సీనియర్ నాయకులు శివ పురం రవి కుమార్ పాల్గొన్నారు

## ఉదయ్ కుమార్‌కు ఘనంగా వీడ్కోలు



బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 25

బదిలీపై గుంటూరు వెళుతున్న చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు బి.ఉదయ్ కుమార్ ను ఆ కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. 2018లో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు వచ్చిన ఆయన తొలుత డ్వామాలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పనిచేశారు. అనంతరం 2020 సెప్టెంబరు నుంచి చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులుగా విధులు చేపట్టారు. కొంతకాలం బాపట్ల జిల్లాకు కూడా చేనేత, జౌళి శాఖ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. సుదీర్ఘకాలం జిల్లాలో ఉదయ్ కుమార్ అందించిన సేవలను ఈ సందర్భంగా ఈతముక్కల, చీమకుర్తి, ఉలిచి, అమ్మనబ్రోలు చేనేత సొసైటీల అధ్యక్షులు కొనియాడారు.ఈ సన్మాన కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వీ.భీమయ్య, డెవలప్మెంట్ ఆఫీసర్ డీ.వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కే.నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ



పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 25

పొదిలిలో త్వరలో ఏర్పాటు చేయనున్న అగ్నిమాపాక కేంద్ర స్థలాన్ని బుధవారం నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించారు జిల్లాకు నడి కూడలి ప్రాంతమైన పొదిలి పట్టణంలో ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేసింది కాగా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం కేటాయించిన స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ క్షుణ్ణంగా పరిశీలించి రెవెన్యూ అధికారులకు అవసరమైన సలహాలు సూచనలు అందించారు పట్టణ శివారులోని కంబాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గల సర్వే నంబర్ 172 బై ఒకటి దాఖలా1,50 ఎకరాల స్థలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు జరుపుతున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణతోపాటు కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి జాన్ ఎర్విన్, మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిలారి సుబ్బారావు, పలువురు సర్వేయర్లు, అగ్నిమాపక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ సిద్ధాంత కర్త ఆచార్య దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 25

భారతీయ జనతా పార్టీ సిద్ధాంత కర్త ఆచార్య దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణము లోని రా చర్ల రోడ్ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు . ఈసందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ మాట్లాడుతూ బిజెపి సిద్ధాంత కర్త, ఏకాత్మతా మానవతా వాదం రూపశిల్పి పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శమని అన్నారు. భారత దేశంలోని గ్రామాల స్వపరిపాలన వికేంద్రీకరణ ద్వారా దేశ అభివృద్ధి ముడిపడి ఉందని తెల్పిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈసందర్భంగా ఏరియా వైద్య శాలలో పేషంట్ల మధ్య కేక్ కట్ చేసి పేషంట్లకు వైద్యశాల సిబ్బందికి పంచి పెట్టారు పేషంట్లకు బ్రెడ్ ,పండ్లు పంచి పెట్టారు ఈ కార్య క్రమం లో వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ సూరి బాబు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,రాష్ట్ర కిసాన్ మోర్చ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి బాధుల్ల,నియోజక వర్గ ఏస్ సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,యువ నాయకులు కె కృష్ణ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,సీనియర్ నాయకులు శివ పురం రవి కుమార్ పాల్గొనడం జరిగింది.

# ఎస్. వి కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు









పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 25

ఎస్, వి మరియు ఈ, టి, ఎన్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం కరస్పాండెంట్ ఏలూరి సుబ్బారావు మరియు ఏలూరి నరైను ఆధ్వర్యంలో పట్టణములోని అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమముకు ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్, అరివేముల వైద్యాధికారి గద్దె ఏడుకొండలు, ఎంఈఓ కరుణ కుమారి, ఉపాధ్యాయుడు, సయ్యద్ ఖాదర్ వలీ, విచ్చేశారు.అనంతరం ముఖ్య అతిథులుచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ముఖ్య అతిథులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశలో చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా మంచి విద్యని అభ్యసించి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని . అంతేకాకుండా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ను పొందే దశగా కృషి చేయాలని లక్ష్యలను నిర్దేశించుకుంటూ వారికి అనుగుణంగా కష్టపడాని సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందించారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎం వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్, కేబిఎన్ఎస్ ప్రసాద్, వి మాధవ, కే సి హెచ్ ప్రసాద్, రామిరెడ్డి, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం పక్కన ఉన్న బోరులోని పాత మోటర్ ఎక్కడ..?



బేస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 25:

బెస్తవారిపేట మండలంలోని పెద్దఓబినేనిపల్లి గ్రామ సచివాలయం పక్కన ఉన్న బోరు బావిలోని పాత మోటర్ ఏమైంది అని కాలనీ ప్రజలు చర్చించుకుంటున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం గ్రామ సచివాలయం పక్కన ఉన్న ఇటువంటి బోరులోనీ మోటారు, పంపు సెట్టు, పది పది అడుగుల పైపులు మరియు దానికి సంబంధించినటువంటి కేబులు అప్పట్లో పనిచేయడం లేదని స్థానిక పంచాయతీ సెక్రెటరీ పాత మోటర్ ను బోరు బావిలో నుండి తీసి ఆ బోర్లు లో కొత్త మోటారు, కొత్త పంపు సెట్టు, పైపులు మరియు కేబులు కొత్తది ఏర్పాటు చేశారు. అప్పటినుండి పాత మోటార్ కు సంబంధించినటువంటి వస్తువులు పంచాయతీ కార్యాలయంలో భద్రపరచాల్సి ఉండగా సంబంధిత అధికారులు మరియు సిబ్బంది వాటిని భద్రపరచకుండా బయటపడవేశారు. ఆ మోటార్ కు సంబంధించిన వస్తువులను అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తీసుకువెళ్లి రిపేర్ చేయించుకుని తమ పొలంలోనీ బోరుకు బిగించుకున్నట్లు సమాచారం. గ్రామస్తులు మాత్రం ఆ పాత మోటర్ ఏమైంది అని పంచాయతీ అధికారులను ప్రశ్నించగా తమకు తెలియదు అంటూ సమాధానం ఇస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై పెద్ద ఓబినేని పల్లె పంచాయతి సెక్రటరీ వివరణ కోరగా పాత మోటారు తీసి పక్కన పెట్టి కొత్త మోటర్ ను ఏర్పాటుచేసిన విషయం వాస్తవమేనని కానీ అది ఎవరు తీసుకెళ్లారో తమకు తెలియదని సమాధానం ఇచ్చారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పక్కన పెట్టిన మోటారుకు సంబంధించిన వస్తువులను ఎవరు తీసుకెళ్లారో తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని పెద్ద ఓబినేనిపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వైభవంగా ఏకాదశి సందర్బంగా హనుమాన్ చాలీసా పారాయణం





పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 25

పొన్నలూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురు వెలసి ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధిలో స్వామి వారికి కోపరేటివ్ శాఖ అధికారి కంద్రాతి వెంకట సుబ్బారావు, వెంకట శైలజ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు బుధవారం నాడు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాగంగా ఏకాదశ సందర్బంగా హనుమాన్ చాలీసా పారాయణము, అన్నమయ్య కీర్తనలు, శ్రీ రాయసం వెంకట రమేష్ గారిచే భగవద్గీత పఠనం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.హనుమత్ ప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ సువర్చలా ఆంజనేయ స్వామి వారికీ పంచామృత అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు, పెద్దారావు గురుస్వామి చక్కా వెంకట కేశవరావు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.భక్తులకు కంద్రాతి వెంకట సుబ్బారావు (రాంబంటు) వెంకట శైలజ కుటుంబ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు తో పాటు అల్పాహారం ఏర్పాటు చేశారు.

### రైతన్నకు మేలు చేయడమే మన కూటమి ప్రభుత్వం

## ధ్యేయంగా కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ..





ప్రకాశం సెప్టెంబర్ 25 పెన్ పవర్

ప్రకాశం జిల్లా తాళ్లూరులో అన్నదాత రైతన్నకు మేలు చేయడమే మన కూటమి ప్రభుత్వ ధ్యేయంగా, రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో మన ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. ఈ సందర్భంగా దా.లక్ష్మి మాట్లాడుతూ... పకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని పురుగుమందులు అధికంగా వాడకూడదని లక్ష్మి హితవుపలికారు. ప్రజారోగ్యము భవిష్యత్ తరాల కోసమైన క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించాలని కోరారు. పాలకులు ప్రజలకు మేలు చేయాలన్న సిద్ధ శుద్ధితో అధికారం చేపడితే దేవుడు కూడా కరుణిస్తాడు. అందుకే మన కూటమి ప్రభుత్వానికి మన పాలకులు ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చం నాయుడు వ్యవసాయం కోసం అనేకమైన అధునాతన యంత్ర పరికరాలను తిరిగి సబ్సిడీపై ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించారు.

## అభివృద్ధి వైపు బాటలు...ఇది మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం : గొట్టిపాటి లక్ష్మి




పెన్ పవర్ - దర్శి సెప్టెంబర్ 25

ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన మా కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పయనం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఇది మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం తాళ్లూరు మండల కేంద్రమైన తాళ్లూరు లో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గారు పాల్గొన్నారు. వారితో పాటు తాళ్లూరు మండల తాటికొండ శ్రీనివాసరావు గారు, మండల టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి సిబ్బంది మరియు తదితర అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా డాబబ లక్ష్మి గారు మాట్లాడుతూ... వందరోజుల కూటమి పాలనలో ప్రజల ఎంత సంతృప్తిగా ఉన్నారు, ఏ ఏ పథకాలు మీకందుతున్నాయి, వ్యవసాయ పంటలు ఎలా ఉన్నాయి తాళ్లూరులో మౌలిక సదుపాయాలు కల్పన వంటి అంశాలపై ఇంటింటికి వెళ్లి డాక్టర్ లక్ష్మి ప్రజా అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్ లక్ష్మి తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వరుణ దేవుడు కూడా కరుణించాడని ఈ ఏడాది వ్యవసాయంపై కూడా ఆశలు పెట్టుకున్నామని వివరించారు డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు.

## ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పోషకాహార మాస ఉత్సవాలు



దొనకొండ సెప్టెంబర్ 25 పెన్ పవర్

పోషకాహార మాస ఉత్సవాలు సందర్భంగా ఈరోజు దొనకొండ మండలం హై స్కూల్ మరియు కేజీబీవీ స్కూల్లో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని, యాక్టివ్ సూపర్వైజర్ కె. ఆదిలక్ష్మి, ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ నైన్త్ క్లాస్ మరియు ఎయిత్ క్లాస్ బాలికలకు రక్తహీనత గురించి వివరించడం అయినది రాగి జావా, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని తెలియజేశారు ఎం.ఎల్.హెచ్ పి.రూతు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత గురించి బాలికలకు తెలియజేయడం అయినది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం డి. రామాంజనేయులు, కేజీబీవీ ప్రిన్సిపల్ మమత కేజీబీవీ సిబ్బంది మరియు అంగన్వాడి వర్కర్స్ ఎస్.కె నసీమా సుల్తానా, లీలా కుమారి, ఝాన్సీ రాణి, జయమని, నిర్మల, మరియు ఆశ వర్కర్ నాగేంద్రమ్మ, విద్యార్థినీలు పాల్గొనడం జరిగింది.

## నెల్లూరులో మాగుంట పార్వతమ్మకు నివాళులు అర్పిస్తున్న కావ్య



కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 25

ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

బుధవారం నెల్లూరులోని మాగుంట పార్వతమ్మ నివాసానికి చేరుకొని పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరంఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి అభివృద్ధికి పార్వతమ్మ విశేషంగా కృషి చేసిందని తెలిపారు. అడిగిన వారికి సహాయం చేస్తూ, కష్టాల్లో ఉన్న వారి బాధలను తీర్చడం జరిగిందన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించండి

### ఒకటో వ పట్టణ ఎస్.ఐ. టి సుమన్



కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 25

ట్రంకు రోడ్డు లోని శ్రీ పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్ లో బుధవారం కావలి ఒకటో వ పట్టణ ఎస్సై టి సుమన్ వారి సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై టి సుమన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం లో ప్రయాణిస్తున్న వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉండాలని తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సు తో పాటు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. అలా లేని పక్షంలో వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వారి సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# చిలకలూరిపేటలో ప్రత్తిపాటి మాతృమూర్తి చిన నారాయణమ్మ దశదినకర్మ..

## చిన నారాయణమ్మకు పుష్పాంజలి ఘటించిన ప్రముఖులు







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 25:**

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి చిన నారాయణమ్మ సంస్మరణ సభ చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో బుధవారం జరిగింది. సంస్మరణ సభకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఇటీవల అనారోగ్యంతో చిన నారాయణమ్మ మృతి చెందిన సంగతి తెలిసిందే. దశదినకర్మ సందర్భంగా సంస్మరణ సభ ఏర్పాటు చేయగా హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు... చిన నారాయణమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. చిన నారాయణమ్మ కుమారుడు ప్రత్తిపాటి పుల్లారావు, కోడలు వెంకటకుమారితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జీవీ ఆంజనేయులు, బూర్ల రామాంజనేయులు, చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చింతమనేని ప్రభాకర్, తెనాలి శ్రావణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాసరావు, తెదేపా సీనియర్ నేత, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు మాజీ ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, మక్కెన మల్లికార్జునరావు, బొల్లినేని వెంకటరామారావు, నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, సినీ నిర్మాత, నటుడు కొల్లా అశోక్‌కుమార్, సహా పలువురు ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇరువురు మట్కా జూదరుల అరెస్టు

### *రూ 8000ల నగదు స్వాధీనం*

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 25**

గిద్దలూరు పట్టణం లోని అభిరుచి హోటల్ దగ్గర మట్కా ఆడుతున్న ఇద్దరు వ్యక్తులు ను అదుపులో కీ తీసుకొని వారి వద్దనుండి, 8000/- అమౌంట్ సీజ్ చేసి వారి మీద కేసు నమోదు చేశారు గిద్దలూరు అర్బన్ సిఐ కె సురేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.

## నేడు గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 25:**

విద్యుత్ లైన్ మరమ్మత్తులు ఉన్న నేపథ్యంలో భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ ఏడుకొండలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పల్లెటూరు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేసి విద్యుత్ లైన్ ల మరమ్మత్తులు చేపట్టనున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ అసౌకర్యాన్ని గ్రామ ప్రజలు గ్రహించి సహకరించాలని ఆయన కోరారు.

## సజ్జాపురం మాజీ సర్పంచ్ కనకమ్మ మృతి

**– నివాళులర్పించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**





**పెన్ పవర్, సెప్టెంబర్ 25, అద్దంకి**

నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలోని సజ్జాపురం గ్రామం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలప్రోలు వెంకట్రావు మాతృమూర్తి గ్రామ మాజీ సర్పంచ్ తెలప్రోలు కనకమ్మ బుధవారం మృతిచెందగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి విషయం తెలుసుకొని సజ్జాపురం గ్రామం వెళ్లి కనకమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తేలప్రోలు రమేష్, అట్లా పెద్ద వెంకటరెడ్డి, అనంతవరపు దేవదానం (దేవా )స్థానిక తెదేపా నేతలు తదితరులు వున్నారు.

## అక్రమంగా ఇసుక తోలుతున్న ఎడ్లు బళ్ళు పట్టివేత

**చీరాల ,పెన్ పవర్ ,సెప్టెంబర్ 25**

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఏడు ఎడ్ల బళ్ళను చీరాల రెవెన్యూ అధికారులు బుధవారం పట్టుకున్నారు. చీరాల నగర్ పంచాయతీ పరిధిలో ఇసుక అక్రమ తవ్వకాలు,రవాణా సాగుతున్నాయని సమాచారం అందడంతో తహసిల్దార్ గోపికృష్ణ ఆదేశాల మేరకు ఆర్.ఐ, వీఆర్వోలు మెరుపు దాడి చేయగా ఏడు ఎడ్ల బళ్ళు ఇసుక లోడ్ తో కనిపించగా వాటిని స్వాధీన పరచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా ఎడ్ల బళ్ళ మీద ఇసుక రవాణా చేయడం నేరమన్నారు.



## రాష్ట్ర పునర్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి





**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్,సెప్టెంబర్ 25**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర పునర్నిర్మాణానికి కృషి చూస్తున్నారని అందుకనే ఇది మంచి ప్రభుత్వం అని బాపట్ల పార్లమెంటు సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పోతుమర్రు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కూచిపూడి మైన అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలన్న సదుద్దేశం తో తామందర్నీ కలుపుకొని వెళ్లి కేంద్ర ప్రభుత్వం వద్ద నిధులు మంజూరుకు చంద్రబాబు నాయుడు కృషి చేశారన్నారు. అందుకనే ఇది మంచి ప్రభుత్వం అని అభివర్ణించారు. అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారన్న ఇటువంటి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు, స్థానిక శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందన్నారు, అటువంటి పరిస్థితుల నుంచి గట్టెక్కించి రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచే దిశగా చంద్రబాబు నాయుడు పాలన చేస్తున్నారని గుర్తు చేశారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. గత పాలనకు ఈరోజు జరుగుతున్న చంద్రబాబు నాయుడు పాలనకు వ్యత్యాసం గుర్తుంచుకోవాలని, అదేవిధంగా గత ప్రభుత్వంలో పని చేసిన నాయకులకు ఇప్పుడు పని చేస్తున్న నాయకులకు వ్యత్యాసం చేసుకోవాలని తెలియజేశారు. అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి పనిచేస్తున్న ఇటువంటి మంచి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలనికోరారు, ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం బ్రోచర్లను అంటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి వై పిచ్చి రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వూసా రాజేష్,తహసిల్దారు ప్రమీల,ఇన్చార్జ్ ఎంపీడీవో అనురాధ, పార్టీ నాయకులు కూచిపూడి రవి,జి రవి,కూచిపూడి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద బొమ్మలాపురం చిన్న గుడిపాడు గ్రామాల్లో పొలంపిలుస్తోంది






**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 25**

మండలం లోని పెద్ద బొమ్మలాపురం, చిన్నగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలంపిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ. ప్రస్తుతం సాగులో ఉన్న ప్రత్తి, మిరప పంటలను క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భన లో మిరప పంటలో సూక్ష్మ దాతు లోపల రాకుండా నివారిచడానికి మిరప నాటిన 30 రోజుల నుండి నెలకొక సారి అన్ని సూక్ష్మ పోసాకాలు కలిసిన మిస్త్రామాన్ని ఆగ్రోమిన్ మాక్స్ 2.5 జీఎంఎస్ లేదా ఫార్ములా ఎన్ ఎ:6-2 జీఎంఎస్ లేదా ఫార్ములా ఎన్ ఎన్ ఎ :4-3గ్రాముల /లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసినట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చు. అలాగే ఈ పంట నమోదు, రైతు ఈ కే వైఎస్ గురించి, సి సి ఆర్ సి కార్డులు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి రైతులకు తెలిపారు. రబీ కాలంలో వర్షధార, తక్కువ కాల పరిమితి గల పంటలైన మినుము, అలసంద, జొన్న, శనగ పంటలు సాగు చేయాలనీ రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ గండి వీరారెడ్డి, టీడీపీ నాయకులు రమణారెడ్డి, వెంకట రమణ రెడ్డి చిన్న గుడిపాడు, టీడీపీ నాయకులు శేషాద్రి గారు, గ్రామ వ్యవసాయ సహాయకులు నీలా నాయక్, హరిజన నాయక్, వీఆర్వో లు, పిఎస్ లు, రైతులు పాల్గొన్నారు.

### సృజనాత్మకతను వెలికి తీసేందుకు

# చెకుముకి టాలెంట్ టెస్టులు దోహదం

**జన విజ్ఞాన వేదిక సైన్ సంబరాల్లో భాగంగా అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో పాఠశాల స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలు.**

**ప్రశ్న పత్రాలను విడుదల చేసిన ఆ పాఠశాల హెడ్మాస్టర్ దాసరి గురుస్వామి.**

**టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించిన సైన్సు ఉపాధ్యాయులు ఎన్ వి నారాయణ, జి ప్రకాశరావు.**

**పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు.**




**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 25**

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, మేధాశక్తిని వెలికి తీసేందుకు చెకుముకి టాలెంట్ టెస్టులు దోహదపడతాయని అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సైన్ సంబరాల్లో భాగంగా ఈ నెల 25వ తేదీన పాఠశాల స్థాయి లో చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించారు. అందులో భాగంగా కొమరోలు మండలం అల్లినగరంలోని ఎంవీఎస్ జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ల ప్రశ్నాపత్రాలను హెడ్మాస్టర్ గురుస్వామి విడుదల చేశారు .ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకత ను , మేధాశక్తిని వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు దోహదపడగలవని అన్నారు. అంతేకాక విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకొనుటకు ఎంతగానో ఉపయోగపడగలరని అన్నారు. అనంతరం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పోటీలలో ఆ పాఠశాల చెందిన విద్యార్థులు పాల్గొనగా ,ఆ పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ జి ప్రకాష్ రావు పర్యవేక్షించారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్, కోటేశ్వరరావు, శివరాం, సుజాత, గురువయ్య, సిబ్బంది బాలాజీ, రసూల్ బి తదితరులు పాల్గొన్నారు.

## “సంక్షోభ సమయంలో జనక్షేమం కోసం పనిచేసింది మంచి ప్రభుత్వం”



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 25:**

సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజల చేత అనిపించుకుంది కూటమి ప్రభుత్వం. దిగ్విజయంగా వంద రోజులు పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ మంత్రి ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలు మేరకు 35వ వార్డు నందు సచివాలయం నుండి "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి , మున్సిపల్ చైర్మన్ రఫని,35వ వార్డు పార్టీ అధ్యక్షులు కాసుల శివ కృష్ణ , వార్డు పార్టీ ప్రధాన కార్యదర్శి బచిన శరత్ , సీనియర్ నాయకులు కరిముల్ల , తెళ్ల సుబ్బారావు ,ఎస్ ఎస్ సుభని , భీమవరపు సుబ్బారావు , మూరుకొండ మల్లి బాబు ,కొండ వీరయ్య మిరియల రత్నకుమారి గారు, ముల్ల కరిముళ్ల , కుల్లి చిన్నబాబు , షేక్ జానీ బాషా ,కేబీ రోడ్డు మస్తాన్ వలి ,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ప్రజాప్రభుత్వానికి మద్దతుగా నిలవడం జరిగింది.

## వంద రోజుల పాలన పై ప్రజలు నుంచి విశేష స్పందన...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 25**

నియోజకవర్గం లోని మాజీ మంత్రి వర్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుసారం వంద రోజులు మంచి ప్రభుత్వం గురించి చిలకలూరిపేట మండల పరిధిలోని బొప్పుడి గ్రామంలో ఇంటి ఇంటికీ తిరిగి 100 రోజుల పాలన కరపత్రాలు పంపిణీ చేసి వివరించడం జరిగింది,అదే విధంగా ప్రజల నుంచి మంచి స్పందన లభించింది, సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజల చేత అనిపించుకుంది కూటమి ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ , సీనియర్ నాయకులు అంబటి సోంబాబు ,క్లస్టర్ ఇంచార్జి గుంజి శ్రీనివాసరావు , గుంటి కోటి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శ్రీనివాసరావు , పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సై టి కిషోర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఆకుపాటి



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 24**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు బుధవారం ఎస్సై టి.కిషోర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసినా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్. అనంతరం వారికి శాలువా కప్పి బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో యువనాయకులు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, హ్యూమన్ రైడ్స్ డిస్టిక్ కన్వీనర్ గాడి మహేంద్ర, మాల్యాద్రి రెడ్డి, టౌన్ నాలుగోవ వార్డ్ మెంబర్ అవుల నారాయణ, పుప్పాల రామూర్తి, షేక్ అఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

## తెట్టు యూ.పీ స్కూల్ ను సందర్శించిన ఎంఇఓ గోవర్ధన్





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 25:**

మండలం పరిధిలోని తెట్టు గ్రామంలో ఉన్న అప్పర్ ప్రైమరీ స్కూల్ ను స్థానిక ఎంఈఓ-2 గోవర్ధన్ బుధవారం సందర్శించారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించి, పలు రిజిస్టర్లు, హాజరు పట్టిని తనిఖీచేశారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులు చక్కా రవి ఐ.ఎఫ్.ఫీ ప్యానెల్ ద్వారా ఇంగ్లీష్ విద్యను ఏడవ తరగతి స్టూడెంట్స్ కి భోదించడాన్ని పర్యవేక్షించి టీచింగ్ విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా నాలుగవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన టీ.ఎల్.ఎం ఎంతో ఆకట్టుకుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు లెర్నింగ్ అవుట్ కమ్స్ పై పలు విలువైన సూచనలు ఎంఇఓ గోవర్ధన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ వారి మౌఖిక

**పెన్ పవర్ దొనకొండ, సెప్టెంబర్ 25**

ఈరోజు ది.25.09.2024 వ తేదీన గౌరవనీయులు చావలి సునీల్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ వారి మౌఖిక ఉత్తర్వుల మరియు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీయుత సరే. శ్రీనివాస రావు గారి ఆదేశానుసారం దొనకొండ మండలం ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు హాలు నందు సమాచార హక్కు చట్టం 2005 పై దొనకొండ మండల పరిధిలోని మండల స్థాయి అధికారులు వారి సిబ్బంది అయినా గ్రామస్థాయి అధికారులకు, ప్రజలకు, రైతులకు ప్రజాప్రతినిధులకు అందరికీ అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం 2005 ముఖ్య ఉద్దేశం, ఉపయోగాలు, లక్ష్యాలు, ప్రతి ఒక్కరూ ఈ చట్టం ద్వారా తమకు కావలసిన సమాచారాన్ని పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ముప్పాళ్ళ శ్రీమతి %ఔ%. రమాదేవి గారు మాట్లాడుతూ ఈ చట్టం. 11/05/2005 న పార్లమెంటులో ఆమోదం పొందింది. 15/06 /2005 న రాష్ట్రపతి ఆమోదించారు. తదుపరి 12/10/2005 నుండి అమలులోకి వచ్చింది.

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం కు మాత్రం ఈ చట్టం 20/03/ 2009 నుంచి అమల్లోకి వచ్చింది. సమాచార హక్కు అనగా ఏ అధికార యంత్రాంగం నియంత్రణ క్రింద ఉన్న ఏ సమాచారాన్ని అయినా ఈ చట్టం కింద పొందగలిగే హక్కు. ఉదాహరణకు పనులను పత్రాలను తనిఖీ చేసే హక్కు, రికార్డులలో ఉన్న సమాచారాన్ని ఎత్తు రాసుకోవడం, వాటి నకలు ,సర్టిఫైడ్ కాపీలను తీసుకోవటం సమాచార సంపత్తి,సర్టిఫైడ్ సాంపిళ్ళు తీసుకోవటం, ఫ్లాపీలు, డిస్కులు, టేపులు, వీడియో క్యాసెట్ రూపంలో మరేదైనా ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న సమాచారాన్ని పొందడం.సమాచారం కంప్యూటర్లో గాని మరి ఏదైనా పరికరంలో ఉంటే ప్రింట్ అవుట్ ద్వారా దానిని ప్రజలకు అందించటం.

**చట్టం ఉద్దేశం:** 1.అధికార యంత్రాంగంలో పారదర్శకత





జవాబుదారితనం తీసుకురావట. 2. అవినీతిని అరికట్టటం

3. ప్రభుత్వం వాటి విభాగాలు ప్రజలకు జవాబుదారీగా ఉండటం

4. సమాచారంలో పారదర్శకత ఉండాలి

5. ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించటం పరిమిత ద్రవ్యవనరులను సమర్ధవంతంగా వినియోగించటం

ఈ చట్టంలోని నిబంధనలు చట్ట రూపం వచ్చిన తర్వాత అధికార యంత్రాంగం ఈ క్రింది అంశాలను విధిగా పాటించాలి

సెక్షన్ 4 (1) ( బి) లోని 17 అంశాలను విధిగా పాటించాలి. అధికార యంత్రాంగానికి సంబంధించిన వివరాలు పనులు విధులు దాని అధికారులు ఉద్యోగులకున్న అధికారాలు విధులు పర్యవేక్షణ జవాబుదారీతనానికి సంబంధించిన మార్గాలతో పాటు నిర్ణయ ప్రక్రియలో అనుసరించే విధానాలు కార్యనిర్వహణలో పాటించే సూత్రాలు కార్యనిర్వహణలో ఉద్యోగులు పాటించే నియమ నిబంధనలు, ఆదేశాలు మాన్యువళ్ళు,రికార్డులు, నియంత్రణలో ఉన్న పత్రాల రకాలకు సంబంధించిన ప్రకటనలు, విధానాల అమలు కోసం పౌరులతో సంప్రదింపులు జరిపేందుకు ఉన్న వివరాలు సలహాలు ఇచ్చేందుకు గాను ఇద్దరూ లేక అంతకన్నా ఎక్కువ మంది సభ్యులతో బోర్డులు కౌన్సిల్లు కమిటీలు అధికారులు ఉద్యోగుల సమాచార సంపుటం అధికారులు ఉద్యోగులు పొందే నెల వారి జీతం నెల వేతనం నిబంధనల ప్రకారం ఉన్న పరిహార చెల్లింపు వివరాలు సబ్సిడీ పథకాల అమలు తీరు వాటికి కేటాయించిన నిధులు ఆ పథకాల లబ్ధిదారుల వివరాలు అందుకు మంజూరు చేసే రాయితీలు, పర్మిట్లు అనుమంతులు పొందుతున్న వారి వివరాలు గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి లక్ష్మి నారాయణ గారు మాట్లాడుతూ ఈ చట్టం గురించి, పౌర సమాచార అధికారుల పేర్లు హోదాలు ఇతర వివరాలు సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డును ఏర్పాటు చేయటం 4(1)(బి)లో నిర్ణయించిన తీరుగా ఇతర సమాచారం ఏదైనా ఈ ప్రకటనలన్నీ ప్రతి ఏడాది తాజా సమాచారంతో మళ్ళీ ప్రకటించాలి. మార్పులు చేర్పులు ఉన్నయెడల అప్డేట్ చేయాలి.

**చట్ట పరిధిలోకి ఎవరు వస్తారు?**

కేంద్ర ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రభుత్వం స్థాపించిన లేక వాటిని యంత్రంలో ఉన్న లేక ప్రత్యక్షంగానో పరోక్షంగానో వాటినుండి నిధులు పొందుతున్న అధికార యంత్రాంగాలు, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం సమాచారం ఎవరిని అడగాలి. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సెక్షన్ 5(1)మేరకు %ఆıం /జుఆıం% ఉంటారు .సమాచారం కోసం సమాచారం తెలిపే బోర్డు సెక్షన్ 4 (1) (బి ) ప్రకారం బోర్డు ఏర్పాటు చేయాలి అతనికి మనకు కావలసిన సమాచారాన్ని దరఖాస్తు ఇచ్చి పొందవచ్చు. దరఖాస్తుకు నిర్దిష్ట నమూనా ఉందా అంటే నిర్దిష్ట నమూనా అంటూ ఏమీ లేవు తెల్ల కాగితంపై సమాచారం కోసం విన్నపము అని రాసి ఇస్తే చాలు దరఖాస్తు రుసుము వివరాలు గ్రామస్థాయి సమస్యలకు ఉచితం మండల స్థాయి సంస్థలకు ఐదు రూపాయలు జిల్లాస్థాయి కేంద్ర స్థాయి సంస్థలకు రు. 10/- చెల్లించాలి.

**దరఖాస్తు రుసుము ఎలా చెల్లించాలి ?...:** జీవో ఎంఎస్ నెంబర్ 740 సమాచార హక్కు చట్టం 7(3) మేరకు నగదు ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ చెక్ లేదా డిడి లేదా చలానా రూపంలో చెల్లించవచ్చు. దరఖాస్తు రుసుము దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి ఉచితం రేషన్ కార్డు ఉన్నవారికి వర్తిస్తుంది. సమాచారం ఎందుకు అని అడిగే ప్రశ్న ఎవరికీ లేదు సహ చట్టం సెక్షన్ 6(2)ప్రకారం ఏ అధికారికి సమాచారం ఎందుకు అని అడిగే అధికారం లేదు. సెక్షన్ 4(2) ప్రకారం ప్రజలు వీలైనంత తక్కువగా ఈ చట్టాన్ని ఆశ్రయించేటట్లు చూడటం కోసం ప్రతి అధికార యంత్రాంగం ఎవరు కోరకుండానే వీలైనంత ఎక్కువ సమాచారాన్ని వివిధ ప్రసార సాధనాల ద్వారా ప్రజలకు అందించేందుకు కృషి చేయాలి. సెక్షన్ 5 ప్రకారం పౌర సమాచార అధికారి మరియు సహాయ పౌర సమాచార అధికారి నియామకం అయ్యారు సమాచారం కోసం దరఖాస్తు పౌరుడి నుంచి అందిన పెమట 30 రోజుల కాల పరిమితి ఉంటుంది. సెక్షన్ 6(2) ప్రకారం అధికార యంత్రాంగానికి ఒక దరఖాస్తు అందినప్పుడు ఆ సమాచారం మరో అధికార యంత్రాంగానికి సంబంధించినది అయితే ఆ దరఖాస్తును వారికి పంపాలి. ఆ విషయాన్ని కూడా దరఖాస్తుదారునికి తెలియచేయాలి. అది కూడా ఐదు రోజులలోపు పంపాలి.మొదలగు అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమములో మండల అభివృద్ధి అధికారి శ్రీ. వాళ్ళు. వసంత రావు నాయక్ గారు,మండల్ హోసింగ్ రామ మోహన్ గారు, దేవయ్య గారు,గ్రామస్థాయి అధికారులు కార్యదర్శులు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## బిజెపి వ్యవస్థాపక అధ్యక్షులు దీన్ దయాల్‌కు ఘన నివాళి

**కొమరోలులో బిజెపి జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో దీన్ దయాల్ జయంతోత్సవ వేడుకలు.**

**దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నేతలు.**



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 25.**

భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దీన్ దయాల్ జయంతోత్సవ వేడుకలను బుధవారం కొమరోలులో బిజెపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి ముఖ్యంగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ ఏర్పాటుకు, అభివృద్ధికి, దేశాభివృద్ధికి దీన్ దయాల్ చేసిన సేవలు మరువరానివని ఆయన పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ నేతలు, కార్యకర్తలు దీన్ దయాల్ ఆశయాలను అమలు అమలు చేస్తూ బిజెపి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు వివి రామిరెడ్డి తోపాటు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొని దీన్ దయాలి కు నివాళులర్పించారు.

## కొమరోలు ఘనంగా హాజరతినా సయ్యద్ హాజీరబీబీ ఖాతున్ అమ్మజాన్ ఉరుసు మహోత్సవం





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 25**

కొమరోలు లోని ప్రధాని ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన వెలిసిన ఫకీరాల్ వలి స్వామి దర్గా షరీఫ్ లో బుధవారం హాజరితినా సయ్యద్ హాజీరబీబీ ఖాతూన్ అమ్మాజాన్ ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు .ఆ సందర్భంగా దర్గా నిర్వాహకులు దర్గాను ,దర్గా ప్రాంగణం తో పాటు ప్రధాన వీధులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు .దర్గా నిర్వాహకులు ఇంటి నుంచి స్వామి వారి గ్రంథమును కనకతప్పట్లు, మేల తాళాలతో దర్గాకు చేర్చారు. ఆ సందర్భంగా మత పెద్దలు దర్గాలో ఫాతిహాలు నిర్వహించారు. అనంతరం భక్తులు దర్గాను సందర్శించి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఫాతేహాల నైవేద్యాన్ని పంపిణీ చేశారు. రాత్రి 7 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కులమతాలకు అతీతంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం దర్గాలో ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించే సాంప్రదాయం కొనసాగుతున్నది.

## పెన్ పవర్ ఎఫెక్ట్ కూల్ డ్రింక్స్ ఇతర షాపులపై దాడులు

***తూనికల కొలతల అధికారి రియాజ్ వెల్లడి.***

***కొన్ని షాపులకు 34 వేల రూపాయల ఫైన్.***

***అధిక ధరలతో కూల్ డ్రింక్స్ విక్రయాలు చేస్తే కఠిన చర్యలు.***

**పెన్ పవర్, కంభం సెప్టెంబర్ 25**

తూనికల కొలతల అధికారులు కూల్ డ్రింక్స్ మరియు బేకరీలు 34 వేల రూపాయల ఫైన్ విధించినట్లు తోనికల కొలతల అధికారి రియాజ్ తెలిపారు. అధిక ధరలకు కూల్ డ్రింక్స్ విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని వారిని హెచ్చరించారు. గడప దాటితే చల్లగా గొంతులో పడాల్సిందే. వినియోగదారులను ఆసరా చేసుకొని అధిక ధరలకు కూల్ డ్రింక్ షాపుల వారు విక్రయాలు చేస్తున్నారు. వాటర్ బాటిల్ నుండి ఎలాంటి కూల్ డ్రింక్స్ అయినా అదనపు దారాలు చెల్లించి కొనాల్సిందే. ప్రశ్నించే హక్కు లేదు . కంభం బస్టాండ్ సమీపంలో అనేక కూల్ డ్రింక్స్ షాపులో అధిక ధరల తో కూల్ డ్రింక్స్ విక్రయాలు చేస్తున్నారు. అడిగే వారు లేరు ప్రశ్నించే వారు లేరు ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతున్నారు . ప్రయాణికులు అవసరానికి వీటిని ఆశ్రయించక తప్పడం లేదు. అరికట్టాల్సిన అధికారులు ఎక్కడ. మొక్కుబడిగా తనిఖీలు చేసి వెళ్తున్నారు కానీ వీరిని పసి కట్టలేక పోతున్నారు. ఇంటికి ఎవరైనా అతిథులు వచ్చినా టీ కాఫీ ల తర్వాత ఎక్కువగా ఇచ్చేది కూల్ డ్రింక్స్ మాత్రమే. కూల్ డ్రింక్స్ వాడకం భారీగా పెరిగింది .దీంతో వ్యాపారులు ఆసరా చేసుకొని అంతకంతకు పెంచేస్తున్నారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు అంతా కూల్ డ్రింక్స్ తెగ తాగేస్తున్నారు .అవసరాన్ని బట్టి కొనక తప్పడం లేదు.



ఇలాంటి అవకాశాన్ని వ్యాపారులు దర్జాగా సొమ్ము చేసుకొనడంపై అధిక ధరలపై అనేకమంది పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దాడులు నిర్వహించి అధిక ధరలను అరికట్టాలని అనేకమంది వినియోగదారులు కోరుతున్నారు. తూనికల కొలతల సిబ్బంది పాల్గొన్నారు.

## పక్కా ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం నిర్వహణ**

**పాల్గొన్న మండల స్థాయి అధికారులు**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 25**

ప్రభుత్వం మంజూరు చేసిన పక్క ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు సరిత గతిన పూర్తి చేసుకోవాలని కొమరోలు ఎంపీడీవో డి నరసయ్య కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఇల్లు -మన గౌరవం కార్యక్రమంలో భాగంగా బుధవారం కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి కొమరోలు హౌసింగ్ శాఖ ఏఈ జి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, ఎంపీడీవో నరసయ్య, తాసిల్దార్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు ఏపిఎం పాండురంగ ప్రసాద్ ,ఏపీ ఓ మహాలక్ష్మి దేవి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంపీడీవో నరసయ్య మాట్లాడుతూ, 2025 మార్చి నాటికి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోని లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు ఉండవని ఆయన తెలిపారు. కావున లబ్ధిదారులు తమకు మంజూరైన పక్కా ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకొని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, పేదలకు సొంత ఇంటి కలను సహకారం చేయాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం పక్క ఇళ్లను మంజూరు



చేస్తున్నదని, అందువల్ల లబ్ధిదారులు ఉత్సాహం చూపి తమకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకొని సొంత ఇంటి కలను సహకారం చేసుకోవాలని కోరారు. హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అర్థాంతరంగా నిలిచిపోయిన పక్కా గృహాల నిర్మాణాలను కొనసాగించుకునేందుకు లబ్ధిదారులకు అవసరమైన ఇనుము, సిమెంటు, ఇసుక ను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని, అంతేకాక పెండింగ్ బిల్లులను కూడా మంజూరు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు .ఆ కార్యక్రమంలో వివిధ సచివాలయాలు పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు ,ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, హౌసింగ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసిలో ఘనంగా ఫార్మ సిస్ట్స్ డే వేడుకలు




**చీరాల, సెప్టెంబర్ 25,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసిలో, ఫార్మసి స్ట్ డే వేడుకలను, అత్యంత ఘనంగానిర్వహించినట్లు, కళా శాల సెక్రటరి వనమా రామకృ ష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమం తుల లక్ష్మణరావు లు సంయు క్తంగా తెలియజేశారు. ఫార్మసి స్ట్ డే సందర్భంగా, కళాశాల లో ఫార్మసిస్ట్స్ డే వేడుకలు నిర్వహించినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. నాగే శ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో, కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడు తూ, ప్రపంచంలో అత్యున్నత వృత్తులలో, ఫార్మసి మూడవ దని, అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులను గడించిన వృత్తి అని తెలిపారు. సమాజంలో హెల్త్ కేర్ ప్రొఫెషన్లో, ఫార్మసి ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. ఔషదాల పరిశోధన,తయా రీ,పంపిణీలలో ఫార్మసిస్ట్ పాత్ర మరువ లేనిదని తెలిపారు. ప్ర పంచ ఆరోగ్య అవసరాలను తీర్చటం ఫార్మసిస్టుల ప్రధాన కర్తవ్యం అని తెలిపారు.కళా శాల డైరెక్టర్ డాక్టర్ సి. సుబ్బా రావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, ఔషధాలను, వాటి ఔన్నత్యాన్ని గురించి సవివరంగా తెలిపారు. ప్రకృ తిలో అన్నింటిలో ఔషధ గు ణాలు ఉన్నాయని, వాటిని సరియైన రీతిలో ఔషధాలుగా తయారు చేసి, ఇచ్చినట్లైతే అద్భుతంగా పనిచేసి రోగ నిరో ధకాలుగా ఉపయోగ పడతా యన్నారు. ఫార్మసిస్ట ఔన్న త్యాన్ని గూర్చి విద్యార్థులకు వివరముగా తెలియజేశారు. ఫార్మసిస్ట్ డే సందర్భంగా కళా శాలవిద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల లో,గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. యం.కె. చైతన్య ప్రసాద్ కన్వీన ర్ గా వ్యవహరించిన ఈ కార్య క్రమంలో, అడ్మినిస్ట్రేటివ్ మేనే జర్ ఆర్.వి. రమణమూర్తి, అ ధ్యాపకులు, అధ్యాపకేతర సి బ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడిన రైతు మృతి

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 25**



పంట చేనుకు సాగు నీరు పెట్టడానికి వెళ్లిన రైతు వర్షం తాకిడికి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన సంఘటన బుధవారం భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామపంచాయతీ శివారు తాతావారి పాలెం గ్రామంలో చోటుచేసుకుంది . గ్రామానికి చెందిన పడమట రామారావు (70) అనే వృద్ధుడు యధావిధిగా బుధవారం తెల్లవారు జామున పంట పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో వర్షం రావడంతో రామారావు ప్రమాదవశాత్తు కాలవలో జారిపడ్డాడు. ఎంతసేపటికి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా వేమవరం ఛానల్ నుండి పెద్దవరం వైపు వెళ్లే కాలువలో మృతి చెంది ఉండటాన్ని గుర్తించారు.పంట పొలానికి వెళ్ళిన వ్యక్తి మృతి చెందటంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుని భార్య కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది.కాగా మృతునికి ఇరువురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.

## కూలి రేట్లు పెంచాలంటూ హమాలీలు ఆందోళన




**వేటపాలెం , పెన్ పవర్ , సెప్టెంబర్ 25**

ఆంధ్రప్రదేశ్ పౌర పౌర సరఫరాల సంస్థ పరిధిలోని గిడ్డంగుల వద్ద పనిచేసే తమ కూలీ రేట్లు పెంచుతూ కొత్త జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హమాలీలు బుధవారం ఆందోళనకు దిగారు.ఇందులో భాగంగా వారు దేశాయిపేటలోని గెడ్డంగుల ఎదుట బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కూలీ రేట్ల ఒప్పందం గడువు ముగిసి 9 నెలలు అవుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వం కొత్త జీవోను విడుదల చేయకపోవడం పట్ల వారు నిరసన వ్యక్తం చేశారు.

## ఇది మంచి ప్రభుత్వం చెందవరం గ్రామంలో దిగ్విజయం

**దొనకొండ పెన్ పవర్, సెప్టెంబర్ 25**

మండలం చందవరం గ్రామం లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం (100 రోజుల పరిపాలన) కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ గారి ఆదేశాలతొ సచివాలయ సిబ్బంది అధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించటం జరిగింది ప్రకాశం జిల్లా దొనకొండ మండలం చందవరం గ్రామం నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడపగడప తిరుగుతూ 100 రోజుల సుపరిపాలన గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎంతో అవగాహన కలిగి ఆకర్షితులుగా ఉన్నారంటూ పలు అంశములను ప్రజలకు వివరిస్తూ వారిని మంచి స్పందన వచ్చిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు ఇది మంచి ప్రభుత్వం అనే పేరుతో ఈ రోజు చందవరం సచివాలయ ఉద్యోగస్తులు టిడిపి , కార్యకర్తలు, మహిళలు అభిమానులు పెద్ద సంఖ్య లో పాల్గొని ఈ ప్రోగ్రామ్ ని జయప్రదం చేయటం జరిగింది.



# చీరాల రూరల్ సీఐను కలిసిన వేటపాలెం ఎస్సై




**వేటపాలెం ,పెన్ పవర్ ,సెప్టెంబర్ 25**

చీరాల రూరల్ సీఐగా కొత్తగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శేషగిరిరావును వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వేటపాలెం మండలంలోని శాంతిభద్రతల పరిస్థితి ఇతర అంశాలపై వారిద్దరూ కాసేపు చర్చించుకున్నారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఎస్సైకి సీఐ శేషగిరిరావు స్పష్టం చేశారు.బాధితుల పక్షాన నిలవాలని ఆయనకు సూచించారు.

## కాపునాడు సేవా సమితి బాప ట్ల జిల్లా నూతన అధ్యక్షునిగా లక్కాకుల నాగేశ్వరరావు



**చీరాల, సెప్టెంబర్ 25, పెన్ పవర్**

చీరాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి సమావేశంలో, రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల శివ నాగేశ్వరరావు,కార్యదర్శి తోట శ్రీనివాసరావు హాజరై, బాపట్ల జిల్లా నూతన అధ్యక్షుని,రాష్ట్ర న్యాయవాదుల విభాగం కార్య దర్శిని ప్రకటించి, వారికి నియా మక ఉత్తర్వులు అందజేశారు. బాపట్ల జిల్లా కాపునాడు అధ్య క్షుడిగా లక్కాకుల నాగేశ్వరరా వును, రాష్ట్ర న్యాయవాదుల విభాగం కార్యదర్శిగా కనపర్తి రామారావును నియమిస్తూ, వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు శివనాగేశ్వరరావు మాట్లాడు తూ, కాపులు కష్ట కాలంలో వున్న సమయంలో, వారికి సహాయ సహకారాలు అంది స్తూ, కాపు భవన నిర్మాణానికి కృషి చేయాలన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజలను కలుపు కొని, జనసేనపార్టీ ని బలోపే తం చేస్తూ, పవన్ కళ్యాణ్ కి అండగా వుండాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కాపు సంఘ నేతలు పోలుదాసు రామకృష్ణ, మిరియాల శ్రీని వాసరావు, గొట్టిముక్కల నాగే శ్వరరావు, మామిడాల శ్రీనివా సరావు, ఆకిశెట్టి పుల్లయ్య నా యుడు, మహిళా అధ్యక్షురా లు రెడ్డి లత, లక్ష్మి, కాపు సం ఘీయులు పాల్గొన్నారు.

# పండిట్ దీన దయాళ్ సేవలు చిరస్మరణీయం

**బిజెపి సీని యర్ నేత మువ్వల వెంకట రమణారావు**

**అత్యంత ఘనంగా పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు**



**చీరాల, సెప్టెంబర్ 25,పెన్ పవర్**

పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ్, భారతీయ జన తా పార్టీ అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, బిజెపి సీ నియర్ నేత మువ్వల వెంకట రమణా రావు అన్నారు. భార తీయ జనతా పార్టీ సిద్ధాంత కర్తల్లో ఒకరైన, పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ్ 108వ జయంతి వేడుకలను, చీరాల బిజెపి కార్యాలయంలో ఘనం గా నిర్వహించారు. తొలుత పండిట్ దీన దయాళ్ చిత్ర పటానికి, పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించా రు. పండిట్ దీన దయాళ్ జ యంతి వేడుకలలో భాగంగా, కేక్ కట్ చేసి, కేక్ ను, స్వీట్స్ ను అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు మువ్వల వెంకట రమ ణారావు, మేడికొండ భరణీరా వు, అవ్వారు హను ప్రసాద్, సర్విశెట్టి సుబ్బరామయ్య, నెల్లూరు బలరామ్ సింగ్, బిజెపి నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నది

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి




























**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 25:**

బుధవారం ఉదయం కొండపి నియోజక వర్గ కేంద్రంలో జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. తమీమ్ అన్సారియా తో కలసి ప్రతి ఇంటికి వెళ్లి 100రోజుల ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి గడపలోనూ ఇది మంచి ప్రభుత్వం... మనసున్న ప్రభుత్వం అంటూ మంత్రితో ఆయా కుటుంబసభ్యులు మమేకమయ్యారు. "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలను, స్టిక్కర్లను మంత్రితో కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందించారు. ఈ సందర్భంగా కొండపి గ్రామంలో 50 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ, 100 రోజులు పూర్తిచేసుకున్న ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మన జిల్లాలోని మద్దిరాలపాడు గ్రామంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రంలో 64 లక్షలు మంది సామాజికి పింఛన్ దారులకు 3 వేల రూపాయలు నుంచి 4 వేల రూపాయలకు పెన్షన్ పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి 7 వేలు రూపాయలు అందించామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటిన్లను ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో 16 వేల 700 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని ప్రకటించారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీల అభివృద్ధికి ఊపిరి పోశారన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని మంత్రి గుర్తుచేశారు. విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 74 ఏళ్ల వయస్సు లో 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, వరద ప్రభావం తగ్గేవరకు ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడపడానికి గొప్ప విజన్ నాయకుడు, పరిపాలన దక్షతకలిగి దూరదృష్టి ఉన్న నాయకుడు మనకు ముఖ్యమంత్రి గా ఉన్నందున అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందుకు దూసుకెళుతుందన్నారు. ఈ వంద రోజుల పాలనలో జిల్లాలో 10 కోట్ల రూపాయలతో 3 సాంఘిక సంక్షేమ హాస్టల్ బిల్డింగ్ లకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కొండపిలోని గురుకుల పాఠశాలకు 13 లక్షల రూపాయలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కు 14 లక్షలు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సిమెంటు రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి 143 కోట్ల రుపాయలు మంజూరైనట్లు మంత్రి వివరించారు. అలాగే 15 కోట్ల రూపాయలతో 5 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగిందని మంత్రి తెలిపారు. 2014-19 కాలంతో 13,616 మంది ఎన్టిఆర్ హౌసింగ్ స్కీం కింద ఇల్లు నిర్మించుకోవడం జరిగిందని, వారికి రావాల్సిన బిల్లులు త్వరలో చేలించేలా వెరిఫికేషన్ జరుగుచున్నదని, లబ్దిదారులందరికి త్వరలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. అక్టోబర్ 1 నుండి అర్హత కలిగిన పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేసేలా గ్రామ సభలు నిర్వహించి పెన్షన్ లబ్దిదారుల ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ఈ రోజు కొండపిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ నెల 20 తేదీ నుండి ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం అంటే ఏమిటి, వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరించడం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు రానున్న వంద రోజుల్లో ఏమేమి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, అన్నీ రంగాలో జిల్లాను ఎలా అభివృద్ధి చేయాలని అనే ఒక విజన్ ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరిగిందన్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో జరుగుచున్న మీ కోసం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను చేపట్టేందుకు 140 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యాక్రమాలు, రైతాంగానికి ఉపయోగపడేలా పొలం బడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లలో 2.69 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. అర్హత వుండి పెన్షన్ రాలేని వారికి అక్టోబర్ నెల నుండి గ్రామా సభలు నిర్వహించి అర్హత గల పెన్షన్ లబ్దిదారులను గురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. స్వర్ణాంధ్ర ట 2047 ప్రోగ్రాం కింద రాబోవు 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో జిల్లాను ముందు నిలిపేందుకు ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుచున్నాదన్నారు. ప్రతి శనివారం హౌసింగ్ డే జరుపుకుంటూ ఇల్లు మంజురైన లబ్దిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తున స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు జరుగుచున్నవని, ప్రజలు కుడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయి తమ గ్రామాలను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి శ్రీ శ్రీనివాస రావు పొలం బడి కార్యక్రమం వివరాలను, ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఒ శ్రీ సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి ఉషారాణి, తహసిల్దార్ శ్రీ మురళి, కొండపి నియోజక వర్గ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు మూఢనమ్మకాలను వదిలి శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణ.**

**ప్రశ్న పత్రాన్ని విడుదల చేసిన ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్వినీ కుమార్.**

**విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ దోహదం- జన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య.**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 25.**

విద్యార్థులు మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ విజ్ఞానాన్ని అలవర్చుకోవాలని కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ పేర్కొన్నారు .జన విజ్ఞాన వేదిక సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ సహకారంతో నిర్వహిస్తున్న పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా బుధవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో సైన్స్ సంబరాలు నిర్వహించారు .ఆ సందర్భంగా విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ ప్రశ్నిపత్రాలను విడుదల చేశారు .ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో నెలకొని ఉన్న మూఢనమ్మకాలను పారద్రోలి శాస్త్రీయ విజ్ఞానాన్ని విస్తృత ప్రచారం చేయాలన్నారు. విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందిన నేటి రోజులలో కూడా మూఢనమ్మకాలను ప్రజలు నమ్మటం విచారకరమన్నారు. అందువల్ల విద్యార్థులు ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. జన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య మాట్లాడుతూ, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతను వెలిగించేందుకు సైన్స్ సంబరాలు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. మండల శాఖ కార్యదర్శి ఈశ్వర కుమార్ మాట్లాడుతూ గత 34 సంవత్సరాల నుండి తెలుగు రాష్ట్రాలలో 8 ,9 ,10 తరగతుల విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞాన అంశాలు అవగాహన కోసం సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ కార్యదర్శి విశ్వరూప చారి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలోని విజేతలను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని, అలాగే మండల స్థాయిలోని విజేతులను జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసి వారికి ప్రోత్సాహ



బహుమతులు అందించగలరని ఆయన తెలిపారు. బుధవారం కొమరోలు మండలంలోని పాఠశాలల్లో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో 600 మంది కి పైగా విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఎస్.కె రహమత్, కే నిర్మల కుమార్ ఆంగ్ల ఉపాధ్యాయురాలు జి నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు.